VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ: శనివారం; జూన్ 6, 1953 ★ సంచిక 80

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

వదంతులు నిజం కాదట

వాషింగ్టన్, జూన్ 5

కొరియా యుద్ధవిరమణ విషయమై ఉభయపక్షాలకు ఒడంబడిక కుదిరిందనీ, ఈనెల 20 వ తేదీని యుద్ధవిరమణ సంధిసంతకాలు జరగవచ్చుననీ ప్రబలంగా వదంతులు వ్యాపించాయి. ఈవదంతులు సరికాదని అమెరికా విదేశాంగ శాఖవారు ప్రకటించారు.

రాయనపాడువద్ద రైలు ఆపుదల

విజయవాడే రాజధాని చేయాలని అరేడు వందలుమంది ప్రజలు నినాదాలు

రాయనపాడు, జూన్ 5

విజయవాడకు 6 మైళ్ళ దూరంలోవున్న రాయనపాడు స్టేషనులో హైద్రాబాద్ నుండి విజయవాడకు వచ్చే ప్యాసింజరు బండిని ప్రజలు ఆపుచేశారు. విజయవాడనే రాజధాని నగరంగా నిర్ణయించాలనీ, కర్నూలు కూడవద్దు ఆంధ్ర ప్రజల శ్రేయస్సుకు హానికరమనీ నినాదాలిస్తూ సుమారు ఆరు, ఏడు వందల మంది బండిని ఒక గంట వరకు స్టేషనులో నిలుపుచేశారు. (వి. వి.)

రాయలసీమ ఆర్థికాభివృద్ధికి ప్రప్రథమ ప్రాధాన్యత

వివిధ పార్టీలకు చెందిన 44 గురు కోస్తా జిల్లాల శాసన సభ్యుల హామీ ప్రకటన

కేంద్రస్థానమైన విజయవాడలో రాజధానికి అంగీకరించవలసిందిగా అభ్యర్థన

మద్రాసు, జూన్ 5

"రాయలసీమ ఆర్థికాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తాము, రాయలసీమ ప్రాజెక్టులనే మొదట నిర్మిస్తాము. రాజధానిని విజయవాడలో పెట్టడానికి అంగీకరించండి." అంటూ కోస్తాజిల్లాలలో వివిధ పార్టీలకు చెందిన 44 గురు శాసన సభ్యులు నేడొక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనపై వారిలో గోపాలకృష్ణయ్య, బాపయ్య చౌదరి, స్వర్ణ వేంకటయ్య, బొజ్జా అప్పలస్వామి, పిల్లల మర్రి వెంకటేశ్వర్లు, భూపతిరాజు సుబ్బాతాతరాజు, మోటూరి హనుమంతరావు, నడింపల్లి నరసింహారావు, సిద్దన్న గౌడ్ మున్నగువారు సంతకాలు చేశారు.

వీరి ప్రకటనలో ఇలా వుంది:

"నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులు, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన శాసన సభ్యులం మేము రాయలసీమ ఆర్థికంగా వెనుకబడి వున్నదనే విషయాన్ని, రాయలసీమ ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తిస్తున్నాము. అక్కడ నీరంతరం క్షామం తాండవిస్తున్న విషయాన్నికూడ గుర్తిస్తున్నాము. అందుచేత రాయలసీమ ప్రజల ఆర్థికాభివృద్ధికి, ప్రాజెక్టుల నిర్మాణానికి శాసనసభలో వచ్చే ప్రతిబిల్లుకు అనుకూలంగా వోటు చేస్తామని రాజధాని నిర్ణయం జరుగుతున్న ఈ తరుణంలో హామీయిస్తున్నాము. గండికోట, తుంగభద్ర, హైలెవెల్ కాలువ, కడప జిల్లాలోని కాల్వపునర్నిర్మాణాలకు ఆంధ్రరాష్ట్రప్రారంభంనుండే ప్రభుత్వ భవనంతో పూనుకుంటామని, సర్కారు జిల్లాల ప్రాజెక్టులకంటె వీటికే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేస్తున్నాము. రాయలసీమ ప్రజల అనుమానాలను తీర్చడానికి ఈ ప్రకటన చేస్తున్నాము.

ఈ హామీ తీసుకుని, ఆంధ్ర ప్రజానీకానికంతకూ కేంద్ర స్థానంలో అందరికీ అనుకూలంగా వున్న విజయవాడలో రాజధాని పెట్టడానికి మీరు అంగీకరించాలని కోరుతున్నాము.

ఇక నంద్యాల, సిద్ధేశ్వరం ప్రాజెక్టులలో ఏది ముందు ప్రారంభించాలి అనే వివాదంలో విశాలాంధ్రలోభాగంగానున్న తెలంగాణాజిల్లాల అభివృద్ధి దృష్ట్యా రెండు ప్రాజెక్టులను మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చి కేంద్రమే నిర్వహించాలని మేము సూచిస్తున్నాం. సర్కారు జిల్లాల ప్రజలచే ఎన్నుకోబడిన మేము సంతకం చేసి ఇస్తున్న ఈ హామీకి శ్రీ బాగ్ ఒడంబడిక కంటే ఎక్కువగా సర్కారు ప్రజలు బద్ధులై వుండగలరని ఆశిస్తున్నాము."

కర్నూలు జిల్లా కోయిలకుంట్ల శాసన సభ్యుడు శ్రీ వెంకట సుబ్బారెడ్డిగారు ఈ విజ్ఞప్తిని విశ్వాధారంగా చర్చకు సమాధానం యివ్వబోయే మంత్రులు అందజేస్తూ వున్నారు, శ్రీ సుబ్బారెడ్డిగారు ఇలా అన్నారు:

"దీనిలో సర్కారు జిల్లాలకు చెందిన వివిధ పార్టీల ప్రతినిధుల సంతకాలు చేశారు. కాబట్టి శ్రీబాగ్ ఒడంబడిక కంటే దీనికే ఎక్కువ విలువ వుంది. ఈ క్లిష్ట పరిస్థితిలో తన అభిప్రాయాన్ని మార్చుకుని విజయవాడనే బలపర్చవలసిందిగా ప్రకాశంగారిని అర్థిస్తున్నాను. మనం చొరవ తీసుకుంటే ఈవిషయంలో ఏకగ్రీవనిర్ణయం చెయ్యగలం!"

"రాజధాని కాగల అర్హత ఆంధ్రలో ఒక్క విజయవాడకే ఉంది"

డాక్టర్ లంక సుందరం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 4

కర్నూలు తాత్కాలికరాజధానిగా ఉండటానికి ఆంధ్రులెవరూ అంగీకరించరనీ, విజయవాడ ఒక్కటే ఆంధ్రలో రాజధాని కాదగు పట్టణమని పార్లమెంటు సభ్యుడు డాక్టర్ లంక సుందరంగారు నేడొక ప్రకటనలో స్పష్టం చేశారు.

ఆయన తన ప్రకటనలో యింకా ఇలా అన్నారు:

ఆంధ్ర శాసన సభ్యుల సమావేశం దేశంలో ఆంధ్రులను నవ్వులపాలు చేస్తున్నది. రాజధాని విషయం వెనుక పదవుల బేరాలు, గూడుపుఠానీలు, పార్టీల మధ్య, ముఠాల మధ్య జరిగినవన్నదానికి ఏమాత్రం సందేహంలేదు. అందువల్లనే సమావేశం నడుస్తున్న తీరు అవిధంగా ఉంది.

ఆంధ్రరాష్ట్ర స్థాపనకై రాజ్యాంగాన్ని సవరించే బిల్లును పార్లమెంటులో చర్చించడానికి ఇంకా వ్యవధి ఉన్నది. కాబట్టి ప్రస్తుతం జరుగుతున్న శాసన సభ్యుల సమావేశాన్ని వాయిదా వేయవలసిందిగా ప్రకాశంగారిని తదితరులనూ కోరుతున్నా.

"కడుపు కాలుతున్నవాడికి కిరీటం!"

రాయలసీమకు ప్రాజెక్టులే కాని రాజధాని అవసరంలేదని కడప సభ్యుల ఉద్ఘాటన

["విశాలాంధ్ర" విలేఖరి]

మద్రాసు, జూన్ 5

"కడుపు కాలుతున్నవాడికి కిరీటం పెట్టినట్లు, రాయలసీమకు కూడు, గుడ్డ అవసరమై వుండగా రాజధాని ఎందుకు? ఆంధ్ర దేశానికి నడిబొడ్డులో వున్న విజయవాడనే రాజధానిగా ఎంచుకుందాం" అని నేడు ఆంధ్ర శాసనసభ్యుల సమావేశంలో కడపజిల్లా సభ్యులు ఉద్ఘాటించారు.

నేడు సభ ప్రారంభం కాగానే శ్రీ శివరామరెడ్డి (కమ్యూనిస్టు) ఇలా ఉపన్యసించారు:

"కాంగ్రెస్ వర్గాలలో గందరగోళం చెలరేగింది. కర్నూలు నిర్ణయంలో రాయలసీమ మహాసభ పాత్ర వుంది. రాయలసీమ రాజకీయులలో ఒకప్పుడు నాయకత్వ పాత్ర వహించిన జస్టిస్ పార్టీ ప్రముఖులు ఆంధ్ర రాష్ట్రానికి అడ్డుపడ్డారు. కర్నూలువారి కంటె అరవ భూస్వాములే మెరుగన్నారు. ఆంధ్ర ప్రజలకు అపచారం తలపెట్టారు.

రాయలసీమ అభివృద్ధి నిధి భవిష్యత్తు కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టుపై శుభ మీద వేసుకుని ప్రచారం చేశారు. కాని ప్రజలు ఈ ప్రాజెక్టుకు సమాధి కట్టారు. చిదానందంలాంటి వారు రాయలసీమ అభివృద్ధి అద్యోగరకు రాష్ట్రం వద్దని విజ్ఞాపనలు పంపారు.



శ్రీ శివరామరెడ్డి

మద్రాసు రాయలసీమ ప్రతినిధుల మహాసభలో జరిగిన తిరుపతినిర్ణయం ప్రాతిపదికగా ఈకర్నూలు నిర్ణయం జరిగింది. దానిని రాయలసీమ ప్రజలు బలపర్చటంలేదు. మద్రాసుసభ ఆహ్వాన సంఘంలో కమ్యూనిస్టుపార్టీకి సానం ఇవ్వలేదు. తమకు అనుకూలమైనవారిని చేర్చుకుని నిర్ణయం జరిపించుకుని దానిని రాయలసీమ ప్రజలపై రుద్దటానికి చూస్తున్నారు.

రాజధాని అందరికీ కూడలిస్థానంలో వుండాలి. రాయలసీమమిత్రులు ఈవిషయంలో కమ్యూనిస్టు నిర్ణయానికి వచ్చి విజయవాడకే ఓటు చేయాలని కోరుతున్నాను."

శ్రీ పంజం నరసింహారెడ్డి (కమ్యూనిస్టు) గారు ఇలా ఉపన్యసించారు:

"రాయలసీమకు రాజధాని కావాలనటం మంచు పట్టుగా వుంది. శ్రీబాగ్ ఒడంబడికలో రాజధానిఇస్తామన్నారు. గనుక ఇవ్వాలనడం మంచు పట్టు అప్పు మరేమీకాదు.

కర్నూలులో కూనీలు జరుగుతున్నాయి, గనుక రాజధాని పెట్టాలని తిమ్మారెడ్డిగారన్నారు. అంటే ప్యూనిటివ్ పోలీసులతో పాలన సాగిస్తారట. కనక్కయగారి పీఠాన్ని కర్నూలులో పెట్టేంతవరకూ కూనీలు ఆగవు. వెనుకబడిన రాయలసీమను అభివృద్ధి చేసినపుడే అగుపోతాయి.

మింగ మెతుకులేదు మీసాలకు సంపంగినూనె అన్నట్టు తిండిలేదు, గుడ్డాలేదు, రాజధాని అంటున్నారు. కడుపు కాలుతుంటే కిరీటమా? రాజధాని వున్నంతమాత్రం చేత అభివృద్ధికాదు. మద్రాసు రాయలసీమ దగ్గరగానే వున్నది కాని అభివృద్ధి కాలేదు. ప్రత్యేకరాష్ట్రం వల్ల లాభమేమి? పాలు పద్దని కసాయికి కావాలంటారెందుకు? రాయలసీమలో నీటి వనరులు ప్రాజెక్టులు అభివృద్ధి చేసుకోవచ్చు.

శ్రీ పంజం నరసింహారెడ్డి

రాజంపేటలో రాయలసీమ మహాసభ జరిగినప్పుడు ఆంధ్ర రాష్ట్రం వద్దన్నారు. ఆ మహాసభ రాయలసీమకు ప్రాతినిధ్యం వహించలేదు. సీతారామరెడ్డి, పి. యల్. నరసింహారెడ్డిగారు దానిని నడిపారు. కడప కోటిరెడ్డిగారు అక్కడ సర్కారు ప్రజలు డబ్బు పంపారని, వారిని అభినందిస్తూ తీర్మానం పెడతానంటగా అంగీకరించక ఆయనను బయటికి పంపివేశారు.

"పర్యవసిద్దాం"

రాష్ట్రం వద్దన్నవారు రాజధాని నాదాలన్నారు. సెప్రూ ప్రజాభిప్రాయం ప్రకారం రాష్ట్రం నిర్ణయించవలదు అంటున్నారు. ప్రజాభిప్రాయం తెలుసుకోడానికి మనం రాష్ట్రంలో పర్యటిద్దాం. అందుకు మీరు సంసిద్ధులేనా? తుర్లకు మించిపోయే నిర్ణయం చేయక, తప్పు నిర్ణయంకాని విజయవాడలో రాజధాని పెట్టడానికి అంగీకరించండి."

నడింపల్లివారు

తర్వాత నడింపల్లి నరసింహారావుగారు ఇలా మాట్లాడారు:

"ఇప్పుడేనిర్ణయం జరిగితే మనమీద బైండింగ్ కాదు. కర్నూలు సభ రద్దు మార్చవచ్చు. తిరుపతి రాజధాని పెడితే ఇబ్బందులుంటుందన్నారు. తిరుపతిలో భవనాలున్నవన్నారు. మహాతిరుపతం కూడావుంది. మళ్లాల్లో భోజనం చేసి, పత్రాలలో నిద్రపోతున్నని నంతో పించాను. (నవ్వు) ఎవరైనా ఏమయ్యా పత్రంలో నిద్ర పోతున్నావు అంటే, ఇది బుజిలీ. మేము హైద్రాబాదుకు

(మిగతా శవ పేజీలో)

పదవుల ఎరతో సర్కారు కాంగ్రెస్ శాసనసభ్యులను కొనివేసే యత్నం

ఆలపాటి వెంకట్రామయ్యకు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర్రావుకు మంత్రివర్గస్థానాలు?

['విశాలాంధ్ర' విలేఖరి]

మద్రాసు, జూన్ 4

కర్నూలు నిర్ణయానికి ప్రజాభ్యర్థి లేకపోవడం చూచి ఊగిసలాడుతున్న కోస్తాజిల్లాల కాంగ్రెసుశాసనసభ్యులను సంజీవరెడ్డిగారు పిలిచి మంత్రి పదవుల ఆశలు చూపి బెదిరించుకున్నట్లు తెలుస్తున్నది.

గుంటూరుజిల్లా కాంగ్రెసు సభ్యుడు ఆలపాటి వెంకట్రామయ్యగారికి, కృష్ణాజిల్లా కాంగ్రెసు సభ్యుడైన సుబ్రహ్మణ్యేశ్వరరావుగారికి యిలాగే మంత్రి పదవులు ఆశలు చూపెట్టి పరికి కర్నూలుకే ఓటు వేస్తామని వాగ్దానం చేశారని తెలుస్తున్నది. లోక్ పార్టీ వారు కూడ యిలాంటి బేరాలకు తోడ్పడుతున్నారని అనుకుంటున్నారు.

తాము చేసిన కర్నూలు నిర్ణయానికి వస్తున్న తీవ్రవ్యతిరేకతను చూచి కాంగ్రెసు, లోక్ పార్టీ నాయకులు ప్రస్తుత ఆంధ్రశాసనసభ్యుల సమావేశాన్ని ఎంత త్వరగా ముగించితే అంత మంచిదని త్వరపడుతున్నారు. ఆశ్చర్యం అయినకొద్దీ ఊగిసలాట లాడుతున్న తమ పార్టీల సభ్యులసంఖ్య ఎక్కువ అయ్యే అవకాశం వుందని భయపడుతున్నారు.

కర్నూలుకు వస్తున్న వ్యతిరేకతను చూచి కర్నూలు నిర్ణయాన్ని మార్చి రాజీ ప్రతిపాదన చేయాలని విజ్ఞాపనలు చేయడానికి వెళ్లిన వారిని చూచి సంజీవరెడ్డిగారు మండిపడుతున్నారట.

"సర్దుబాటు దుమారం లేపారుగా చూస్తాను. వాళ్ళ జిల్లాల్లో రాజధానే గాదు ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడ వుండకుండా చూస్తాను" అని చిందులు తొక్కుతున్నారట శ్రీ కాకుళం, విశాఖజిల్లాలతో కలసి గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులపై కక్ష సాధింపుతానని బెదిరించుకున్నారట.

గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరులకు ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కటి కూడా యివ్వకపోయినా, ప్రత్యేక సాయుధపోలీసుదళం ప్రధాన కార్యాలయాన్ని బెజవాడకు కేటాయించాలని ప్రభుత్వవర్గాలలో ఆలోచన వున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

శాసన సభ్యులకు ఓటింగుస్వేచ్ఛ

శ్రీ పుసులూరి కోదండరామయ్యగారి విజ్ఞప్తి

తెనుగుపూడి, జూన్ 3

శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకులకు ఈ క్రిందివిధంగా విజ్ఞప్తి చేశారు:

కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, లోక్ పార్టీలు కర్నూలును రాజధానిగా నిర్ణయించడం ప్రతిపాదన తీవ్రవిరోధమని గుర్తుకుతున్నది. నాకు 40 సంవత్సరాల రాజకీయానుభవం వుంది. కాని ఇలాంటిది నేను ఎన్నడూ చూడలేదు. జరిగిన తప్పు జరిగిపోయింది. యిప్పటికైనా సంజీవరెడ్డి, ప్రకాశంగారలు తమ పార్టీల సభ్యులకు ఓటింగుస్వేచ్ఛ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నెహ్రూ ప్రధానికి గౌరవ బిరుదు

కేంబ్రిడ్జ్ యూనివర్సిటీచే

లండన్, జూన్ 4

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంవారు ఈ వేళ భారత ప్రధాని నెహ్రూకు న్యాయశాస్త్రంలో గౌరవ బిరుదు నిచ్చారు.

నెహ్రూ ఈవిశ్వవిద్యాలయంలో చదువుకొని, యం. ఏ. పట్టభద్రుడయినారు. ఒకప్పుడు ఈ విశ్వవిద్యాలయం ఈపాత్రుడు పదవినిగూడా స్వీకరించవలసిందిగా ఆహ్వానం కోరారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూకు ఈ స్వాగతమిస్తూ విశ్వవిద్యాలయ ఆస్థానాధికారి, "మీరు గాంధీ పరాయివారు కారు; మనలో ఒకరే," అని అన్నారు.

"మన రాజీగారికి తమ దేశానికి అధిపతినామా, తమ స్వేచ్ఛా ప్రతిపత్తికి చిహ్నంగానూ స్వీకరించే దేశాలలో భారత దేశం ఒకటి. అటువంటి తరతరదేశాల నాయకులతో కలసి, విశ్వశ్రేయస్సుకు మార్గాల నన్వేషించేందుకు మీరు మన దేశం వచ్చారు"ని అన్నాడు. తమ రెండు దేశాలమధ్య గాఢ పాన్ని సాహిత్యం ఉందన్నాడు.

వారం రోజుల్లో పడదెబ్బ ఫలితంగా 24 గురి మరణం

బీహార్ రాష్ట్రంలో

పాట్నా, జూన్ 4

బీహార్ రాష్ట్రంలో గత వారం రోజుల్లో పడదెబ్బఫలితంగా 24 మంది చనిపోయారు.

రాష్ట్రంలోని వివిధప్రాంతాలలోని గూడులు, నెలవులు, పట్టిపోయాయని కూడా వార్తలు చేరుతున్నాయి.

బాపట్ల మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

బాపట్ల మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశము జూన్ 4, వ తేదీ శ్రీ కాయమూరి హనుమంతరావు (వైస్ చైర్మన్) గారి అధ్యక్షతన జరిగింది. విజయవాడను రాజధానిగా చేయమని కోరుతూ, కర్నూలు రాజధాని చేయడాన్ని నిరసించుతూ తీర్మానించారు. ఆ తీర్మానాన్ని అ సెంబ్లీ హాలుకు టెలిగ్రాం ద్వారా తెలిపారు.

"త్వరలో యుద్ధవిరమణ సంభవమట"

కొరియాలో అమెరికన్ సైనికులకు ఉత్తరాదివారి రేడియో సందేశం

సియోల్, జూన్ 5

"మరికొద్ది రోజుల్లోనే యుద్ధవిరమణ తథ్యం. కాబట్టి మీ ప్రాణాలను అనవసరంగా బలిపెట్టకండి" అని కొరియా యుద్ధరంగంలో ఉత్తరాదివారు, అమెరికన్ సైనికులకు రేడియో సందేశం అందజేశారు.

ఈ సందేశం అమెరికన్, దక్షిణ కొరియా సైనికుల్లో తీవ్ర సంచలనం కలిగించింది.

ఇదేసమయంలో దక్షిణకొరియాలో తాత్కాలిక ప్రధాని, విదేశాంగమంత్రి అయిన పుగన్ యుంగ్ చాయ్, యుద్ధవిరమణ త్వరలోనే సంభవమని దాని కోసం మీరు సంతోషించి దక్షిణ కొరియాను బలిపెట్టి నిశ్చయించిందని" రాయిటర్ విలేఖరితో మీరపెట్టుకున్నాడు.

కొరియా చర్చలు

కొరియా చర్చలు నిన్న తిరిగి ప్రారంభమయినప్పుడు, అమెరికా ప్రతిపాదనకు ఉత్తరాదివారి జవాబు అందజేశారు.

చర్చలు చాల రహస్యంగా ఒక గంటకుపైగా సాగాయి. తిరువాత అమెరికావారి కోరికపై శనివారం వాటికి వాయిదా వేశారు.

ఈ చర్చకు దక్షిణ కొరియావారు బహిష్కరించారు.

ఉత్తరాదివారి జవాబు కొంత ఆశజనకంగా ఉందని అభిజ్ఞవర్గాల వలన తెలుస్తోంది. చిన్న చిన్న విషయాలపై కొద్దిపాటి అభిప్రాయ భేదాలు తప్ప, అంగీకారం కుదిరినట్లే అని వీరు అనుకుంటున్నారు.

ఉత్తరాదివారి జవాబును అమెరికా ప్రభుత్వానికి అందజేశారు. వారుదానిని పరిశీలిస్తున్నారు.

విశ్వనాథం, ప్రకాశంలను ఖండిస్తూ విశాఖనుండి టెలిగ్రాముల వర్షం

రాజధాని నడిబొడ్డులోనే ఉండాలని జిల్లా పి. యస్. పి. అధ్యక్షుని అభ్యర్థన

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ చైర్మన్ మొదలగువారి నుండి తంతులు

విశాఖపట్నం, జూన్ 5

రాజధానిగ కర్నూలును ప్రతిపాదించినందుకు నిరసన తెలుపుతూ, ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించి, ఆంధ్ర దేశానికి నడిబొడ్డులో రాజధాని నిర్ణయించాలని కోరుతూ విశాఖపట్నం జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ బి. ఎస్. మల్లిఖార్జునరావుగారు ప్రకాశంగారికి ఒక టెలిగ్రాము పంపారు.

ఈ టెలిగ్రాము అనేక మంది పురప్రముఖులు కలసి సంయుక్తంగా పంపారు. విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మధిర సుబ్బారావుగారితోసహా టెలిగ్రాములో ప్రకాశంగారికి ఈవిధంగా తెలిపారు:

"మీకర్నూలు ప్రతిపాదన ప్రజలకు పూర్తిగా ఆశాభంగం కల్గించుతోంది. కర్నూలు రాజధానిగ ఉండటం ప్రజానీకానికి ఏమాత్రం సౌకర్యంగాదు, ఏవిధంగానూ ఆచరణయోగ్యంగాదు. రాజధాని కేంద్రంలో ఉండడమే అన్నివిధాల శ్రేయస్కరం"

మరొక ప్రముఖ న్యాయవాది, పడేండ్లుగా విశాఖ వైస్మేయర్‌గా పనిచేసిన శ్రీ మద్ది పట్టాభిరామిరెడ్డిగారు ఒక ప్రకటన చేస్తూ, రాజధాని నిర్ణయం విషయంలో ప్రదర్శించబడుతున్న పదవీ వ్యామోహాన్ని నిరసించారు. ఆంధ్ర ప్రజలందరికీ అందుబాటులో ఉన్న వోటునే రాజధాని నిర్ణయించుటకు అందరూ కృషి చేయాలని కోరారు.

టెలిగ్రాములవర్షం

గత మార్చి నెలలో విశాఖపట్నం ప్రజలు మద్రాసులో జరుగుచున్న ఆంధ్ర ఎసెంబ్లీ సభ్యుల చర్చలను అత్యాతురతతో పరిశీలించుచున్నారు. కర్నూలు రాజధానిని చేయాలనే ప్రతిపాదనను సర్వత్రా ప్రతిఘటించుచున్నారు. అన్ని వర్గాలనుండి మొత్తం ఇప్పటికి 30 కి పైగా టెలిగ్రాములు ప్రకాశం, విశ్వనాథంగార్లకు పంపించబడినవి.

బహిరంగసభ

విద్యార్థుల యాజమాన్యాన అర్థరాత్రి నిన్న సాయంత్రం జరిగిన బహిరంగ సభకు వేలాది ప్రజలు వచ్చారు. శ్రీ వెలిదండ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రజా సోషలిస్టు నాయకులు శ్రీ బి. ఎస్. మల్లిఖార్జునరావు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గుప్త, శ్రీ పట్టాభిరామిరెడ్డి, కమ్యూనిస్టు నాయకుడు ఎల్. సాంబమూర్తి తదితరులు మాట్లాడారు. ప్రజాభీష్టానికి విరుద్ధమైన కర్నూలును తదనంతరం ఆంధ్రదేశానికి నడిబొడ్డులోనే రాజధాని నిర్ణయించాలని, ఈ విషయంలో పార్టీ రాజకీయాలు విస్మరించాలని హెచ్చరించుతూ ఏకగ్రీవంగా సభలో తీర్మానించారు.

త్వరలో యుద్ధవిరమణ సంభవమట

కొరియాలో అమెరికన్ సైనికులకు ఉత్తరాదివారి రేడియో సందేశం

సియోల్, జూన్ 5

"మరికొద్ది రోజుల్లోనే యుద్ధవిరమణ తథ్యం. కాబట్టి మీ ప్రాణాలను అనవసరంగా బలిపెట్టకండి" అని కొరియా యుద్ధరంగంలో ఉత్తరాదివారు, అమెరికన్ సైనికులకు రేడియో సందేశం అందజేశారు.

ఈ సందేశం అమెరికన్, దక్షిణ కొరియా సైనికుల్లో తీవ్ర సంచలనం కలిగించింది.

ఇదేసమయంలో దక్షిణకొరియాలో తాత్కాలిక ప్రధాని, విదేశాంగమంత్రి అయిన పుగన్ యుంగ్ చాయ్, యుద్ధవిరమణ త్వరలోనే సంభవమని దాని కోసం మీరు సంతోషించి దక్షిణ కొరియాను బలిపెట్టి నిశ్చయించిందని" రాయిటర్ విలేఖరితో మీరపెట్టుకున్నాడు.

కొరియా చర్చలు

కొరియా చర్చలు నిన్న తిరిగి ప్రారంభమయినప్పుడు, అమెరికా ప్రతిపాదనకు ఉత్తరాదివారి జవాబు అందజేశారు.

చర్చలు చాల రహస్యంగా ఒక గంటకుపైగా సాగాయి. తిరువాత అమెరికావారి కోరికపై శనివారం వాటికి వాయిదా వేశారు.

ఈ చర్చకు దక్షిణ కొరియావారు బహిష్కరించారు.

ఉత్తరాదివారి జవాబు కొంత ఆశజనకంగా ఉందని అభిజ్ఞవర్గాల వలన తెలుస్తోంది. చిన్న చిన్న విషయాలపై కొద్దిపాటి అభిప్రాయ భేదాలు తప్ప, అంగీకారం కుదిరినట్లే అని వీరు అనుకుంటున్నారు.

ఉత్తరాదివారి జవాబును అమెరికా ప్రభుత్వానికి అందజేశారు. వారుదానిని పరిశీలిస్తున్నారు.

ఆంధ్రలో హర్తాల్

ఏలూరులో 15 వేల మంది ప్రజల నిరసన సభ

ఏలూరు, జూన్ 5

ఏలూరులో నిన్న హర్తాల్ అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ఉద్దరాజు రామంగార్లు ఉపన్యసించారు.

రాజధాని కర్నూలులో నిర్ణయించరాదని విజయవాడనే నిర్ణయించాలని సభలో తీర్మానించారు.

రాజమండ్రి కార్మికుల నిరసన సమ్మె

రాజమండ్రి, జూన్ 5

నేడు రాజమండ్రిలో ఉదయం 8 గంటలకు కర్నూలు ప్రతిపాదనకు నిరసనగా బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగాయి. రిక్షాపుల్లర్, బట్లు, బంట్రు, అల్యూమినియమ్, ఇత్తడి మొదలగు కార్మిక సంఘాలు పనులు మానివేసి పూర్తిగా సమ్మెచేశారు. గత సాయంత్రం పెద్ద బహిరంగసభ జరిగింది. విజయవాడ రాజధాని చేయాలని కోరుతూ తీర్మానించారు.

"భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభివృద్ధిచేసే వరకు నిశ్రమించము"

విశాలాంధ్ర

6-6-53 శనివారం

కర్నూలుకు మంత్రులు ప్రజాసోషలిస్టుసభ్యుల ప్రాతికూల్యం

విజయవాడనే రాజధానిగా చేయాలని శ్రీ నల్లపాటి వెంకట్రామయ్య విజ్ఞప్తి

రాయలసీమకు రాజధాని కోరుతున్నది అక్కడి భూస్వాములేనని శ్రీ డి.సీతారామయ్య స్పష్టీకరణ

["విశాలాంధ్ర" విలేఖరి]

మద్రాసు, జూన్ 4

నేటిమధ్యాహ్నం తిరిగి ఆంధ్రశాసన సభ్యుల సమావేశం కొనసాగింపులో విజయవాడనే రాజధాని చేయాలని గుంటూరు జిల్లా ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారు సూచించారు. అనంతపురం జిల్లా శాసన సభ్యుడు శ్రీ సిద్ధన్న గౌడ (ప్రజాసోషలిస్టు) విశాఖపట్నంగాని, లేక గుంటూరులో గాని రాజధాని నెలకొల్పదగు నన్నారు.

నేటి మధ్యాహ్నం తిరిగి సభ ప్రారంభమైనపుడు శ్రీ కె.వి. రామేశం (లోక్) ఇలా ఉపన్యసించారు :

"ఆర్థికంగా ఆంధ్రరాష్ట్రం లోటు రాష్ట్రం. హైదరాబాదులోని తెలుగు జిల్లాలు చేరనిదే ఆంధ్ర రాష్ట్రనిర్మాణం పూర్తికాదు. ఇప్పుడు రాజధానిని నిర్మించడానికి అవకాశం లేదు. విజయవాడ, గుంటూరులలో కూడ కార్యాలయాలకు కావలసిన ఇండ్లు లేవు. విశాఖపట్టణంలోనే భవన సౌకర్యాలున్నవి. కాంగీరీకులకు ఏర్పాట్లు చేయగల్గవలసి కల్పించాలో ఆ పట్టణాలు ఇండ్లు నిర్మిస్తేనే గాని ఏ పట్టణంలోనూ ప్రభుత్వోద్యోగులకు గృహవసతి కల్పించలేము. ఇప్పుడు నిర్ణయిస్తున్నది తాత్కాలిక రాజధాని అని గుర్తించాలి.

కర్నూలుకు రవాణా సౌకర్యాలు లేకపోయినప్పటికీ కర్నూలునే నిర్ణయించాలి. ఆఫీసుల యేర్పాటుకు వికేంద్రీకరణ పద్ధతి అవలంబించాలి.

విజయవాడలో రాజధాని పెట్టిన యెడల అక్కడ నేలం వెల విపరీతంగా పెరిగిపోయింది. అక్కడి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది. ధనవంతులు బాగుపడటం తప్ప మరేమీ ప్రయోజనం లేదు.

విశాఖ పట్టణం చాల అనువైన పట్టణం అని అంటున్నారు. అది నిజమే. హైకోర్టు అక్కడ పెడతారని ఒప్పందం జరిగిందని అంటున్నారు. అలా ఏమీ జరగలేదు. కాని అలా ఒక సూచనమాత్రం వుంది. ఇది తాత్కాలిక మేగాన అందరూ దీన్ని అంగీకరించాలి."

నల్లపాటి వెంకట్రామయ్య

నల్లపాటి వెంకట్రామయ్య (ప్రజాసోషలిస్టు) ఇలా మాట్లాడారు.

"ఇప్పుడు మనకు కావలసింది రాజధాని విషయమేగాని ఆర్థిక అభివృద్ధి ప్రశ్నాధికలు మాత్రంగావు. నేను గోపాలకృష్ణయ్యగారు పెట్టిన సవరణను బలపరుస్తున్నాను. నేను గుంటూరుజిల్లావాడినైనా విజయవాడనే రాజధానిగా చేయమంటున్నాను. ఒక్క గుంటూరు, కృష్ణాజిల్లాల కమ్యూనిస్టులు మాత్రమే కాక విశాఖనుంచి, రాయలసీమనుంచివచ్చిన కమ్యూనిస్టులుకూడ బలపర్చుతున్నారు. సుబ్బారెడ్డిగారుకర్నూలునుంచివచ్చినవారు కర్నూలువద్దంటున్నారు. ఈ కర్నూలు సమస్య నిన్తవరకు ఎప్పుడూ వినలేదు. హఠాత్తుగా వచ్చింది.

ఈ రోజు కర్నూలు జిల్లానుంచి ఒక పెద్దమనిషి వచ్చాడు. కర్నూలు సంగతి అడిగాను. మేము ఎప్పుడూ కలలో కూడ కర్నూలు రాజధాని అవుతుందనుకోలేదు అన్నాడు అతను.

చిదానందం ఎవరో చెప్తే అది లెక్కలోది కాదు.

వెంకట్రామయ్య అప్పుడు చిదానందం కూడ వున్నారు. ఇంత పుత్రం కూడ మా మీద విశ్వాసం లేదు.

శ్రీబాగ్ ప్యాక్టు ఒకటివుంది. ఇది ఎప్పుడు జరిగింది? ఎవరు చేసుకున్నారు? అప్పటి ఆ కపరిస్థితులేవీ. ఇప్పటివి వేరు. ఇప్పుడు తాత్కాలిక రాజధాని మాత్రమేనని అంటున్నారు. ఏమోజనవో లేచిపోయే రాజధానిని మీరు నమ్ముకుంటే ఆపట్టణం ఏమి అభివృద్ధి అవుతుందని అంటున్నాను.

ఆర్థిక అభివృద్ధికి రాజధానిని ముడిపెట్టకూడదు అని ప్రార్థిస్తున్నాను.

ప్రొఫెసర్ రావు

ఈ మూడు సంవత్సరాలలో రాజధానిపెట్టాలా వద్దా అనేది ప్రశ్న. ప్రొఫెసర్ రావు. ఒక్కసారి మీరంతా వచ్చి కిష్టాలు నాస్తాలని రాయలసీమ అంటున్నారు. ఈ సమస్యలన్నింటికీ అలాగే [illegible] స్థలాన్ని [illegible] రెడ్డిగారు తీసుకున్నారు. ఇలా చేసి రాయలసీమకు రాజధాని తెచ్చారు, కర్నూలుకే వరు వస్తారు?

సర్కారు ప్రజల సహాయం లేనిదే రాయలసీమ ప్రాజెక్టులు నిర్మించుకోడం సాధ్యపడదు. రాయలసీమ ప్రజలు

శ్రీ డి. సీతారామయ్య

పరిశ్రమలు, విద్యాలయాలు, ప్రాజెక్టులు కోరుతున్నారు. శ్రీ బాగ్ ప్యాక్టు అనే కుంటిగుర్రాన్ని తీసుకొచ్చి అడ్డంపెట్టి దానికి బదులు రాయలసీమ ఆర్థికాభివృద్ధికి, ప్రాజెక్టుల అభివృద్ధికి ఒక ఒడంబడిక చేసుకోండని సోషలిస్టు సభ్యుడు సుబ్బారెడ్డిగారు చెప్పారు. ఇది చాలసరియైనది. కమ్యూనిస్టుపార్టీ యిందుకు సిద్ధంగా వుంది. ఇతర పార్టీలు కూడ ఇలాంటి ఒడంబడిక చేసుకోడానికి ఎందుకు ముందుకు రారూడదు?

సర్కారు ప్రజలు రాయలసీమ కరువు నివారణకు కృషి చేశారు. అటువంటిసర్కారు ప్రజలనుమరచిపోగూడదు. అటువంటి సర్కారు ప్రజలను నిందించి తిమ్మారెడ్డిగారు రాయలసీమకే అపఖ్యాతి తెచ్చిపెట్టారు.

మదనపల్లి ప్రజలకు కావలసింది రాజధానికాదు. అక్కడి ప్రజలు బాగుపడానికి ఆనకట్టకావాలని కోరుతున్నారు. చిత్తూరుజిల్లాప్రజలందరకూ కావలసింది ప్రాజెక్టులు. మదనపల్లివారు మెడికల్ కాలేజీ కావాలని కోరుతున్నారు. ఆ కాలేజీని పెట్టించడానికి రాయలసీమవారు, కోటిరెడ్డిగారు ఎందుకు కృషి చేయగూడదని అడుగుతున్నా.

మూడురైళ్లెక్కి మూడురైళ్లు దిగాలి

మదనపల్లిలో ఒకపెద్ద బహిరంగసభలో విజయవాడలో రాజధానిపెట్టాలని కోరారు. లేకపోతే నియోజకవర్గంలో సభలు జరిపినప్పుడు అక్కడ విజయవాడలో రాజధాని కావాలని నచ్చచెప్పితే విజయవాడ రాజధాని కావాలని తీర్మానించారు. చిత్తూరుజిల్లా ప్రజలు విజయవాడనే రాజధానిగా వుండాలని కోరుతున్నారు.

కర్నూలు, చిత్తూరుజిల్లావారికికూడ ప్రయోజనకరం కాదు. కర్నూలు వెళ్ళాలంటే మూడురైళ్ళెక్కి మూడు రైళ్ళు దిగాలి.

మద్రాసులో రాజధాని పెట్టాలని కోరినప్పుడు శ్రీబాగ్ ప్యాక్టు ఎక్కడికి పోయింది? రాయలసీమ అభివృద్ధి చేయాలనే కాంక్ష ఎక్కడికిపోయింది? రాయలసీమ సర్కారు ప్రజలమధ్య గొడవలు పెంచే మీ ఆటలు సాగవని నేను రాయలసీమ భూస్వాములను హెచ్చరిస్తున్నా. విజయవాడను ముఖ్యపట్టణం చేస్తే రాయలసీమ ఎంతో అభివృద్ధి అవడానికి అవకాశముంది. విశాలదృష్టితో విజయవాడనే బలపర్చాలని కోరుతున్నాను.

సిద్దన్నగౌడ ప్రసంగం

సిద్దన్నగౌడ (ప్రజాసోషలిస్టు) ఇలా మాట్లాడారు.

"వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేయడం రాజధానివల్లనా, నంత్రిపదవుల పంపకంవల్లనా సాధ్యముకాదు. ప్రాజెక్టులవల్ల, రోడ్ల నిర్మాణంవల్ల, ఆర్థిక ప్రశాళికలవల్ల సాధ్యమౌతుంది.

ఆంధ్రదేశంలో ఎక్కువమంది అంగుచాలలో వుండి పట్టణాన్ని రాజధానిగా ఎన్నుకోవాలని తద్వారా [illegible] పోవాలని [illegible] తున్నారు.

తప్పు చేయడం మనకు సహజం. అలాంటప్పుడు మన నాయకులు ఒక నేళ తప్పిదం చేస్తే నిర్ణయాన్ని మార్చుకోరాదా?

ఆంధ్రరాష్ట్రంలో రెండు పెద్ద పార్టీలున్నవి. వాటి రెండింటిమధ్య విద్వేషాలు పెరుగుతున్నవి. కాంగ్రెసు, కమ్యూనిస్టుల కార్యాలయాలు విజయవాడలోనే వున్నవి. కమ్యూనిస్టులు రాజధాని విజయవాడలో వుండాలని ఆరునెలలుండి ప్రచారం చేస్తున్నారు. న్యాయంధృష్ట్యా కమ్యూనిస్టు నాయకులు ఆంధ్రరాజధాని విజయవాడ అని చెప్పుతున్నప్పటికీ కాంగ్రెసు నాయకులు విజయవాడ రాజధానిగ వుండగూడదని చెప్పుతున్నారు. లోక్, కాంగ్రెసు వారు పట్టుబట్టి యింకో స్థలాన్ని రాజధానిగ చేయదలచారు. పత్రికలు ఎంతగా వుద్బోధించుతున్నప్పటికి విజయవాడను లోక్, కాంగ్రెసు వారు నిరాకరిస్తున్నారు.

పార్టీ రాజకీయాలకు అతీతంగా నిర్ణయించాలి

రాజధాని విషయంలో పార్టీ రాజకీయాలకు అతీతులుగా వుండాలని ప్రజాసోషలిస్టులకు విజ్ఞప్తిచేస్తున్నాను. విశాలాంధ్ర అనుకున్నదాని కంటె త్వరలోనే యీర్పడే అవకాశం కనబడుతున్నది. కాబట్టి ఆంధ్రదేశ క్షేమం దృష్ట్యా, సౌఖ్యం దృష్ట్యా మీ ఉభయ తీర్మానాలు పునఃసంధించుకుని విశాఖ పట్టణాన్ని రాజధానిగా చేసుకుని రాజకీయ సభ్యతకు తోడ్పడాలని కాంగ్రెసు, లోక్, ప్రజాసోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

రాయలసీమ, సర్కారు ఆంధ్రులకు శాసనసభలో సమాన ప్రాతినిధ్యం యిస్తూ ఒక తీర్మానం చెయ్యాలి. రాయలసీమ అభివృద్ధికి హామీనిస్తూ తీర్మానం చెయ్యాలి. హైకోర్టును రాయలసీమలో రాయలసీమ వారులకు యిష్టమైనచోట పెట్టుకొనే అవకాశంయిస్తూ మూడో తీర్మానం చెయ్యాలి.

అభివృద్ధి ప్రణాళికలు ముఖ్యమా? రాజధాని ముఖ్యమా? అని ఎవరైనా సవాలుచేస్తే రాయలసీమకు రాజధాని కోరుకొనుటకంటే అభివృద్ధి ప్రణాళికలు కోరుకోవడమే ప్రజాసామ్యం అభిప్రాయానుగుణంగా ప్రవర్తించడమౌతుంది. అప్పుడే రాయలసీమ అభివృద్ధి కాగలదు.

పొరపాటు సరిదిద్దుకోడానికి సిద్ధపడి

తాత్కాలిక రాజధాని అంటే ఎన్ని సంవత్సరాలు వుంటుందో తెలియటంలేదు. వాంచూ కూడ విశాఖపట్టణంలో రాజధాని ఏర్పాటు చేయాలని సిఫారసు చేశారు. నామమాత్రమైన కర్నూలులో రాజధాని పెట్టమనలేదు. బయట ప్రజల వ్యతిరేకించుచున్న కర్నూలులో రాజధాని పెడతామని పట్టుబట్టడంలో న్యాయమేమి? ఈ సమయంలో ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులైన విశ్వనాథంగారి పాత్ర యేమి, నా పాత్ర యేమి అని అడగవచ్చు.

రాజకీయ చదరంగంలో పొరపాటు వల్లనో ప్రమాదపాటువల్లనో మా పార్టీ వారం చదరంగపు పావులైనాము.

నాపొరపాటును సరిదిద్దుకొనుటానికి సిద్ధంగావున్నాను. మన ఉపనాయకులైన విశ్వనాథంగారికి ఏమీ తెలియదు. వారికి కర్నూలు తీర్మానాన్ని ప్రతిపాదించవలసినదని నేనే సలహా యిచ్చాను. ఆ తప్పుకు సలహాకు బాధ్యత నాదే.

కర్నూలు ప్రతిపాదనవల్ల ఉద్యోగ సర్కారులవారికి సౌకర్యమగుటయేగాక రాయలసీమ ఆర్థికాభివృద్ధికి తోడ్పడిన వారమవుతాం కామని చెప్పుటకు చింతిస్తున్నాను.

ఉద్యోగ సర్కారు ప్రజలకు నేను చెప్పేది ఏమంటే "మీకు కావలసిన చోట రాజధానిని తీసుకోండి, రాయలసీమ ఆర్థిక అభివృద్ధికి కావలసిన పట్టబద్ధమైన హామీలు యివ్వండి" అని చెబుతున్నా. (హర్షధ్వానాలు)

విశాఖలోనైనా, గుంటూరులోనైనా రాజధాని పెట్టుకుని అనంతపురానికి వీలైతే హైకోర్టు యివ్వండి. హైకోర్టు కంటే ముఖ్యం ఆర్థికాభివృద్ధి పట్టబద్ధ హామీలు. కర్నూలు రాజధానిగా వుండడానికి ఏమాత్రం అర్హత లేదు. మా ముగ్గురు లోక్ సభ్యులు రాజధాని కాగ్యా లయాల వేంద్రీకరణను అసంబద్ధంగా నూచించినారు. కార్యాలయాలు మట్టుగా వివిధ పట్టణాలకు తిరగడానికి మేము ధనికుల ప్రతినిధులము కాము. మన ప్రాంతం నుండి వచ్చిన వారము.

విజయవాడ అర్హత లేకపోతే రాజధానికడకు గుంటూరులోవుంచుకోండి. (హర్షధ్వానాలు) రాజధాని, హైకోర్టులు మీరు తీసుకోండి (హర్షధ్వానాలు) మాకు ఆర్థికాభివృద్ధి కవసరమైన చట్టబద్ధ హామీలు చాలు. (హర్షధ్వానాలు)

రాయలసీమ చాల వెనుకబడివున్నది. మంచినీటి సౌకర్యాలు కూడ లేవు. మా హైస్కూళ్లు పూరి గుడిసెలలో పెట్టుకున్నాం. కట్టడములకు సోయిలేదు. జిల్లాబోర్డువారి సహాయాలు కూడ చాల తక్కువగా వున్నది. ఇంత వెనుకబడిన ప్రాంతాన్ని యే విధంగా అభివృద్ధి చేసుకోవలెనో చూడవలసినదాని రాజధానికాదు.

రాజీకి వద్దాం

ప్రయత్నం చేస్తే రాజీ నిర్ణయానికి రావటం సుస్సాధ్యమైన విషయం గానూ. నాగిరెడ్డిగారికికూడ విజయవాడనే రాజధానిగా కావాలని పట్టు పట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. స్వార్థతనే దృష్టిలో పెట్టుకొని ఏదో ఒకచోట రాజధాని పెట్టుకోడానికి ఒప్పుకోమని నాగిరెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నా.

తాత్కాలికసౌకర్యాలు చేయడంవలన రాయలసీమ, సర్కారు ప్రజలకు సంతృప్తి కలుగుటయేగాక, దివంగతులైన శ్రీరాములుగారి, వెంకటప్పయ్యగారి ఆత్మలకు శాంతి కలుగును.

మా పార్టీ నాయకులకు మీకు స్వేచ్ఛ ఓటింగును అనుమతి యివ్వాలని సవినయముగ విజ్ఞప్తి చేస్తున్నా. ఇది కేవలం ఓటువేయడం కాదు. ఆంధ్రకళ్యాణాన్ని దృష్టిలో పెట్టుమని నేనే ఓటు గనుక లోక్, కాంగ్రెసు పార్టీ నాయకులకు వారి పార్టీ సభ్యులకు స్వేచ్ఛ ఓటింగుకు అవకాశం యివ్వమని కోరుతున్నా."

పిల్లలమర్రి

పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు ఇలా వుపన్యసించారు :

"కమ్యూనిస్టుపార్టీ విజయవాడ మీద ప్రత్యేకాభిమానం, రాయలసీమలోని యితర పట్టణాలపై దురభిమానం

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు

లేదనిచెబుతున్నా. ఒకచోటమాకు ఓట్లు ఎక్కువరావచ్చు. ఓట్లు రాకపోవచ్చు. ఓట్లు రానిచోట రాజధాని వుండగూడదనే దృష్టితో మేము వ్యతిరేకించడంలేదు. ఇక ముందు కూడ చేయమని స్పష్టం చేస్తున్నా.

కమ్యూనిస్టు శాసనసభ్యులను ఎక్కువ పంపించారనే కసితో సర్కారు ప్రజలపై కక్ష సాధించాలనే ఖైరి కాంగ్రెసు నాయకులైన సంజీవరెడ్డిగారి ప్రకటనల ద్వారా తెలుస్తున్నది.

ఆవిధంగా వారు నాలుగు జిల్లాలను వదలుకోలేరు. కాని కమ్యూనిస్టులు రాయలసీమలో రాజధానివద్దని స్వాగతుకు రాయలసీమ - దలిచేశామని కాదు. రాయలసీమనుంచికంగా అభివృద్ధిచేయాలని భూసంస్కరణలు కావాలని కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుంది.

రాజధానికి కొన్నిలక్షణాలుండాలి. వాంచూ రాకపూర్వం గుంటూరు కూడ విజయవాడే అన్నారు. వాంచూకు సమర్పించిన నివేదికలోగూడ విజయవాడలో రాజధాని పెట్టాలని సూచించారు. లేపలలో మీటింగుపెట్టి విజయవాడలో రాజధాని పెట్టాలని తీర్మానించారు. ఉరవకొండ, కళ్యాణదుర్గం పంచాయితీబోర్డులు విజయవాడలో రాజధాని కావాలని తీర్మానించాయి. ఎలాప్రాంతాలనుండి ప్రజలు విజయవాడే రాజధాని కావాలంటున్నారు. కమ్యూనిస్టుపార్టీ ప్రజాభిప్రాయాన్ని గమనించి విజయ

వాడ అనే నిర్ణయానికి వచ్చింది. లోక్ పార్టీ తిరుపతిలో రాజధాని కావాలని కోరింది. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోనైనా సరే తిరుపతిలో రాజధాని కావాలని లచ్చన్నగారు వగైరా ప్రజల్లో ప్రచారంచేసి హర్షించారా?

కర్నూలులో రాజధాని వుండాలని, విజయవాడలో రాజధాని వుండగూడదని ప్రజలకు చెప్పి వారి అభిప్రాయాన్ని తెల్సుకున్నారా? రాజధాని మీద తీవ్ర భేదాభిప్రాయాలున్నప్పుడు ప్రజలముందుకు తీసుకుపోయి పెట్టాలి.

ప్రకాశం. చెప్పింగే చెప్పకుండా వుంటే మంచిది.

జాతీయోద్యమానికి పుట్టిల్లు

పిల్లలమర్రి విజయవాడ జాతీయోద్యమానికి పుట్టినిల్లు. ఆంధ్ర కాంగ్రెసు వారు శ్రీబాగ్ ఒడంబడిక వచ్చాకనే వారి రాష్ట్ర కార్యాలయాన్ని విజయవాడలో కట్టుకున్నారు. రాజకీయంగా ముఖ్యపట్టణమైన ప్రజల మనోభావాలను తెల్సుకోడానికి వీలైన చోటనే ఏ పార్టీ అయినా ప్రధాన కార్యాలయాన్ని వుంచుకుంటుంది.

ఏపట్టణాన్ని రాజధానిగా తీసుకుంటే ప్రజలను రాజకీయంగా ఐక్యపర్చగలుగుతాం అని ఆలోచించాలి. ఆంధ్రలో భేదాభిప్రాయాలున్నపుడు రాజధాని రాయలసీమలోపెట్టి మళ్ళీ శ్రీబాగ్ పాక్టులాంటిదాన్ని ఒకటి చేయకుందామా? అందరికీ అనువుగా అందుబాటులోవుండే చోట రాజధాని పెట్టుకోవాలి. మద్రాసులో రాజధాని పెట్టాలని కాంగ్రెసువారు సూచించినపుడు శ్రీ బాగ్ పాక్టు ఏమైంది? మద్రాసు రాయలసీమలో వున్నదా?

ఆంధ్ర మహాసభలో శ్రీ బాగ్ పాక్టును వుల్లంఘించుతూ రాజధాని కి సాన్లు మద్రాసులో పెట్టడానికి అంగీకరించామని కోటిరెడ్డిగారు చెబుతున్నారు.

విజయవాడలో వేడి ఎక్కువఅట. అక్కడ మనుషులు వేడివల్ల చచ్చిపోయారని మంత్రి శంకరరెడ్డిగారు చెప్పారు. లక్షా 70 వేలమందిప్రజలున్న విజయవాడలో మంత్రిగారికి చచ్చిపోతారనే భయం వుండాల్సిన అవసరంలేదని చెబుతున్నా. విజయవాడను వ్యతిరేకించడానికి వేడి ఎక్కువన్నే వాదన ఎంతసబబో ఆలోచించండి.

రాయలసీమ వాణి

రాయలసీమనుండి వచ్చే 'సాధన' పత్రిక విజయవాడలో రాజధానికావాలని చెప్పలేదా? పత్రికలు ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తాయా అనిఅడగవచ్చు. పత్రికలూ, సభలూ అన్నీ ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తాయి.

విశాఖకు విశ్వవిద్యాలయాన్ని తీసుకపోవడంవల్ల సర్కారు, రాయలసీమ అభిప్రాయాలు ఎక్కువ అయినాయి.

చల్లా సుబ్బారాయుడు. నేను రాయలసీమవారిని ఒప్పించుతాను. మీరు విశాఖకు ఒప్పుకుంటారా?

పిల్లలమర్రి. శ్రీబాగ్ ఒడంబడికను పాటించాలని చెప్పే పెద్దలే విశాఖను ఎలా ఒప్పించగలరు? కమ్యూనిస్టుపార్టీ విశాఖలో రాజధానిని అంగీకరించదు

విశాఖలో రాజధాని పెడితే రాయలసీమ ప్రజల నైక్యపరచలేరు.

చల్లా సుబ్బారాయుడుగారు దొక్కిం కిగింకోగా అధ్యక్షులు ప్రకాశంగారులేని మీరు అలాచేస్తే యింకా యింత ఉపన్యాసం జరుగుతుందని అభ్యంతరం చెప్పగా సుబ్బారాయుడుగారు ఉపసంహరించుకున్నారు.

పిల్లలమర్రి : సంజీవరెడ్డిగారు అధ్యక్షతవహించిన కంకిపాడురాజకీయ సభలో కమ్యూనిస్టులులేరు. ఆ సభలో విజయవాడలో రాజధాని పెట్టాలని తీర్మానించారు. సంజీవరెడ్డిగారు విజయవాడను తాను వ్యతిరేకిస్తానని, అనుకూలుడనని గానీ నిశ్చితంగా చెప్పకుండా గోడమీది పిల్లివాటంలో వున్నారు.

రాయలసీమ నుండి వచ్చే తంతులను, సభల, పంచాయితీబోర్డుల తీర్మానాలను పాటించేవారైతే మీరు రాయలసీమలో రాజధాని పెట్టాలని కోరేవారా?

అభ్యంతరం ఏమిటి?

రాయలసీమనుండి విశాఖకు పయనమౌతూ [illegible] నిలుచున్న పెద్ద (ఎస్.టి.శ్రీ చేతోత్)

పైకొకటి- లోపలొకటి

ఆంధ్ర రాజధానిని నిర్మించే నిమిత్తం సమావేశమైన అసెంబ్లీ సభ్యులు కొనసాగించుతున్న చర్చలను పరిశీలించే కొలదీ అనేక రహస్యాలు బయటపడుతున్నాయి. ఆంధ్రజాతి శ్రేయస్సుకు విరుద్ధంగా స్వార్థపరులు కొందరు పెద్ద కుట్ర చేస్తున్నారనే అనుమానం రూఢి అవుతోంది.

లోక్ పార్టీ సభ్యుడు, విశాఖ జిల్లా చోడవరం నియోజకవర్గాన్నుంచి ఎన్నుకోబడిన కందర్ప రామేశంగారు నాలుగవ నాటి చర్చలలో ఒక సంగతి బయటపెట్టారు. విశాఖపట్నంలో హైకోర్టు ఏర్పరచాలనే రహస్య ఒడంబడికలేదు గాని 'అలాంటి సూచన వున్నమాట నిజమని' అంగీకరించారు.

అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గంనుంచి ఎన్నికయిన శ్రీ సిద్ధన్నగౌడుగారు మాట్లాడుతూ తాము కర్నూలు సూచనను మొదట్లో బలపరచామనీ, చర్చానంతరం తప్పును గుర్తించామనీ చెప్పారు. అంతటితో ఆగలేదు. విశాఖలో రాజధానిని ఏర్పరచడానికి అందరూ ఏకగ్రీవంగా తీర్మానించడం అవుసరమని వాదించారు. అలాంటి తీర్మానాన్ని ప్రతిపాదించవలసిందిగా విశ్వనాథం, కోటిరెడ్డి గార్లకు విజ్ఞప్తి చేశారు.

అనంతపురంజిల్లా. తాడిపత్రి నుంచి ఎన్నికయిన శ్రీ చల్లా సుబ్బారాయుడుగారు కూడ రాయలసీమవారిచేత విశాఖపట్నంలో రాజధానిని స్థాపించడానికి అంగీకరింప చేస్తామనీ కమ్యూనిస్టుపార్టీ ఆమోదించుతుందా? అని పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారిని సవాలు చేశారు.

వీరంతా మొదట్లో శ్రీబాగ్ ప్యాక్టు ప్రకారం రాయలసీమలోనే రాజధానివుండి తీరాలని పట్టుబట్టినవారే; రాజీబేరాలలో పాల్గొన్నవారే, కర్నూలులో రాజధానిని ఏర్పరచాలని వాదించినవారే!

అట్టివారు ఒక్కవారి రంగు మార్చి విశాఖలో రాజధాని వుండాలని ఏకగ్రీవంగా తీర్మానించుతామనడంలో అర్థం ఏమిటి? శ్రీబాగ్ ప్యాక్టును గౌరవించాలనీ, రాయలసీమలోనే రాజధాని వుండితీరాలనే వాదనలను గాలికి వదిలేసారా? తెరవెనుక జరుగుతున్న నాటకం ఏమిటి?

సత్యవాదికి కర్నూలును ప్రతిపాదించిన నాయకమ్మన్యులకు రాయలసీమ ప్రజాశ్రేయస్సు గురించి ఆలోచనే లేదు. 'పెట్టుపేరుచెప్పి కాయలమ్ముకున్నట్లుగా శ్రీ బాగ్ ప్యాక్టు గౌరవించాలనడం కేవలం వాదనకోసం మాత్రమే. కర్నూలులో ఏర్పరచాలనేది నామమాత్రపు రాజధాని మాత్రమే. ముఖ్య ఆఫీసులన్నీ విశాఖలోనే పెట్టుకోవాలని వారి తాపత్రయం.

బెంగుళూరా విమాన ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం

గౌరవసభ్యులుగా నంబియార్, సి. జి. కె. రెడ్డిగార్ల ఎన్నిక

బెంగుళూరు, జూన్ 4

బెంగుళూరులోని హిందూస్తాన్ విమాన ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘానికి పార్లమెంటు సభ్యులు ఆనంద నంబియార్ (కమ్యూనిస్టు), సి. జి. కె. రెడ్డి (ఆర్.యస్.పి.)గార్లు గౌరవసభ్యులుగా ఎన్నుకోబడ్డారు. గౌరవ సభ్యులుగా నలుగురిని తీసుకొన్నారు. తమ్మా ఇద్దరు సభ్యులకు స్థానిక కమ్యూనిస్టు పార్టీముండి ఎన్నుకొన్నారు.

ఉన్న నాలుగు గౌరవ సభ్యత్వ స్థానాలకు ఇద్దరు కాంగ్రెసువాదులతో సహా 9 మంది పోటీచేశారు. ఎన్నికలు నిన్న జరిగాయి. పోటీచేసిన ముగ్గురు కమ్యూనిస్టుపార్టీసభ్యులూ గెలుపొందారు. అందరికీ పెయ్యికిపైగా ఓట్లు వచ్చాయి. నాలుగో సభ్యుడుగా గెలుపొందిన పార్లమెంటులో ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ సి. జి. కె. రెడ్డిగారు 516 ఓట్లు వచ్చాయి.

కొర్రపాడులో అగ్నిప్రమాదం

సత్తెనపల్లి (గుంటూరు) తాలూకా కొర్రపాడులో జూన్ 2వ తేదీ పగలు ఘోరమైన అగ్నిప్రమాదం జరిగింది. మొత్తం 82 ఇండ్లు భస్మీపటలమైనవి. సుమారు 45 వేల రూపాయలు నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

అందుచేతనే కర్నూలు సూచనకు వ్యతిరేకంగా ప్రజాందోళన పెరగడం, శాసనసభ్యులలో చాలమంది పూగినలాడటం గమనించారు. స్థలం మార్చి, విశాఖను రాజధానిగా చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేదామంటున్నారు.

హైకోర్టు కొంతకాలంపాటు మద్రాసులోనే వుంటుందనే ప్రకటనలోని అంతరార్థంకూడ ఇదే! ప్రజాందోళన తప్పిన తర్వాత రహస్య ఒడంబడిక (లేదా రామేశంగారన్నట్లు సూచన) ప్రకారం హైకోర్టును విశాఖలో స్థాపించవచ్చుననే వీరి అభిలాష.

అంటే నామమాత్రపు రాజధాని కర్నూలులో! హైకోర్టుతోసహా ముఖ్యమైన ఆఫీసులన్నీ విశాఖలో! యిదే కాంగ్రెసు-ప్రజాసోషలిస్టుపార్టీల రహస్యపు ఒడంబడికలోని ఆంతర్యం.

ఇందుకు వ్యతిరేకత తెలుపుతున్న సర్కారు గుమాస్తాలలోని కాంగ్రెసు శాసనసభ్యులకు మంత్రి పదవులు వాగ్దానం చేయబడుతున్నాయి. ఆలపాటి వెంకట్రామయ్య, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు నగైరాలను ఇలా లాలించారని తెలుస్తూంది.

ఈ విధంగా స్వార్థపరులు, పదవీ రాయుళ్లు చేరి ఆంధ్రప్రజలకు ద్రోహం చేయబూనుతున్నారు. ఆంధ్రజాతికి తలరాతలు కలిగించేలా రాజధానిని, ముఖ్య ఆఫీసులను మారుమూల ప్రాంతాలకు తరలించాలని చూస్తున్నారు. వీరి కుట్రలను భగ్నంచేసి, అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో వుండే విధంగా రాజధానిని నిర్మించుకోవలసి వుంది.

ముక్కోటి తెలుగు ప్రజలు తీవ్రాందోళన సాగించుతారని ఆశించుతున్నాము. నడిగడ్డలో ఆంధ్ర రాజధానిని స్థాపించే వరకూ అరుంతతీరుతో కృషి చేస్తానని ఆశపడుతున్నాము.

విశాఖలో రాజధాని పెడితే రాయలసీమ ప్రజల నైక్యపరచలేరు

చల్లా సుబ్బారాయుడుగారు

విశాఖపట్నం, జూన్ 4

విశాఖపట్నం జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చల్లా సుబ్బారాయుడుగారు ఇలా వుపన్యసించారు :

"కమ్యూనిస్టుపార్టీ విజయవాడ మీద ప్రత్యేకాభిమానం, రాయలసీమలోని యితర పట్టణాలపై దురభిమానం లేదనిచెబుతున్నా. ఒకచోటమాకు ఓట్లు ఎక్కువరావచ్చు. ఓట్లు రాకపోవచ్చు. ఓట్లు రానిచోట రాజధాని వుండగూడదనే దృష్టితో మేము వ్యతిరేకించడంలేదు. ఇకముందు కూడ చేయమని స్పష్టం చేస్తున్నా.

కమ్యూనిస్టు శాసనసభ్యులను ఎక్కువ పంపించారనే కసితో సర్కారు ప్రజలపై కక్ష సాధించాలనే ఖైరి కాంగ్రెసు నాయకులైన సంజీవరెడ్డిగారి ప్రకటనల ద్వారా తెలుస్తున్నది.

ఆవిధంగా వారు నాలుగు జిల్లాలను వదలుకోలేరు. కాని కమ్యూనిస్టులు రాయలసీమలో రాజధానివద్దని స్వాగతుకు రాయలసీమ - దలిచేశామని కాదు. రాయలసీమనుంచికంగా అభివృద్ధిచేయాలని భూసంస్కరణలు కావాలని కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుంది.

రాజధానికి కొన్నిలక్షణాలుండాలి. వాంచూ రాకపూర్వం గుంటూరు కూడ విజయవాడే అన్నారు. వాంచూకు సమర్పించిన నివేదికలోగూడ విజయవాడలో రాజధాని పెట్టాలని సూచించారు. లేపలలో మీటింగుపెట్టి విజయవాడలో రాజధాని పెట్టాలని తీర్మానించారు. ఉరవకొండ, కళ్యాణదుర్గం పంచాయితీబోర్డులు విజయవాడలో రాజధాని కావాలని తీర్మానించాయి. ఎలాప్రాంతాలనుండి ప్రజలు విజయవాడే రాజధాని కావాలంటున్నారు. కమ్యూనిస్టుపార్టీ ప్రజాభిప్రాయాన్ని గమనించి విజయ

వాడ అనే నిర్ణయానికి వచ్చ

భాషా ప్రాతిపదికపై హైద్రాబాద్ విభజన

తీర్మానానికి ప్రదేశ్ కాంగ్రెస్ ఆమోదం

హైద్రాబాద్‌ను ఆంధ్ర రాజధానిగా పేర్కొనాలనే సభ్యుల కోరికకు స్వామీజీ హామీ

హైద్రాబాద్, జూన్, 3

(ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు వర్కింగ్ కమిటీ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణం కోరుతూ చేసిన తీర్మానాన్ని చర్చించి అంగీకరించింది. సుప్రీంకోర్టుమార్పు, ఉస్మానియా యూనివర్సిటీమార్పు, బళ్ళారి సమస్యపై మంత్రుల తంతులు మొదలగు ఘటనల నుదహరిస్తూ హైద్రాబాద్‌ను ఆంధ్రరాజధానిగా తీర్మానించాలంటూ కొందరు సభ్యులు పట్టుపట్టారు. అధ్యక్షులు శ్రీ తీర్థ హైద్రాబాదే విశాలాంధ్ర రాజధాని కాగలదని హామీ యిచ్చినమీద సవరణ లుపసంహరించుకోబడ్డాయి.

నేడు సమావేశమయిన హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాలుగు గంటలసేపు చర్చించి హైద్రాబాద్ రాష్ట్ర విభజనను ప్రత్యేకంగా నిర్దేశిస్తూ, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణపై తీర్మానించింది.

సభకు శ్రీ రామానందతీర్థ అధ్యక్షత వహించారు. శ్రీ వి. బి. రాజు కతదినం ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తయారుచేసిన తీర్మానాన్ని ప్రతిపాదించారు. విశాలాంధ్ర కు హైద్రాబాద్ రాజధానిగా వుండాలని ఈ తీర్మానానికి శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం సవరణను ప్రతిపాదించారు. శ్రీ రామానందతీర్థ హైద్రాబాద్‌నగరం ఒక్కటే విశాలాంధ్రకు రాజధాని కాదగివుందని చెప్పారు, శ్రీ రాజలింగం ఆహామీకి తాము తృప్తిపడ్డామనిచెప్పి సవరణను ఉపసంహరించుకొన్నారు.

హైద్రాబాద్ ఆంధ్ర నగరం

నేటి సభకు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులేగాక శాసనసభ, పార్లమెంటు సభ్యులుకూడ ప్రత్యేకాహ్వానంపైనవచ్చి చర్చలలో పాల్గొన్నారు.

శ్రీ కృష్ణమాచారి జోషీ ఎమ్. పి. మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ తీర్మానం సంతృప్తికరంగా లేదన్నారు "ఆగు, చూడు" మన్న పద్ధతివలన ప్రయోజనంలేదని, భాషాప్రాతిపదికపై రాష్ట్ర పునర్విభజన వెంటనే జరిగి తీరాలనీ, లేదా రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు దెబ్బతినగలదనీ హెచ్చరించారు.

శ్రీ హనుమంతరావు వైష్ణవ ఎమ్. పి. తీర్మానాన్ని బలపరుస్తూ, వెంటనే బృహన్మహారాష్ట్ర నిర్మాణం జరగాలన్నారు. హైద్రాబాద్ ఆంధ్రులదే నడంలో సందేహంలేదు అన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ "హైద్రాబాద్ ఆంధ్రులదే అది విశాలాంధ్రకు రాజధాని. దీనిని కాదని, కమీషనర్ రాష్ట్రం చేయాలనుకోవడం చాల అనర్థకం-"అన్నారు.

దేశైక్యతకు భంగం

శ్రీమతి షాహజహానాబేగం ఎమ్. ఎల్. ఏ. భాషారాష్ట్ర నిర్మాణం దేశైక్యతకు భంగకరమని తీవ్రంగా వ్యతిరేకించారు. త్వరగా విశాలాంధ్ర కావాలని పట్టుపట్టరాదనీ, అలాచేసే ముందు మరాఠ్వాడా, కర్నాటక ప్రాంతాల భవిష్యత్తును కూడా ఆలోచించవలసి వుంటుందనీ ఆమె అన్నారు. భాషారాష్ట్ర నిర్మాణంతో మన శక్తి యుక్తుల్ని దుర్వ్యయం చేయరాదని హెచ్చరించారు.

భాషారాష్ట్రాల నిర్మాణం జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమని శ్రీ తూమాటివరావు వ్యతిరేకించారు.

భాషారాష్ట్ర నిర్మాణాన్ని "ఆటవికభావం" అనే వాదాన్ని శ్రీ మహాదేవప్ప రాంపూరే ఖండించారు. "ఒకవేపున ఆంధ్రరాష్ట్రానికి అంగీకరించి, మిగిలినవారికి ఎందుకు అన్యాయం చెప్పాలి? కర్ణాటకరాష్ట్రం వెంటనే ఏర్పడాలి" అని శ్రీ రాంపూరే చెప్పారు

"విషయనిర్ణయం చేయకుండా జాప్యం చేయడం, సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి, అధికారపక్షానికి వదలడమూ కూడ ప్రమాదకరమే"నని శ్రీ భాస్కరరావు హెచ్చరించి, "హైద్రాబాద్‌ను ఆంధ్ర రాజధానిగా చేయమని కోరుదాం"— అన్నారు.

హైద్రాబాద్ - నికింద్రాబాద్‌లను కమీషనర్ రాష్ట్రంగా చేయాలంటూ ఈ మధ్య అబ్దుల్ హుసేన్ సయ్యద్ చాలీ ప్రకటనను శ్రీ కేశవ ప్రసాద్ మిశ్రా (మునిసిపల్ కౌన్సిలర్) ఖండిస్తూ, రాష్ట్రపరిపాలన సక్రమంగా సాగకుండా అడ్డుపుల్లలు తగిలించేవారిని క్షమించరాదన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎం. నరసింగరావుగారు ఇల్లాఅన్నారు.

"ఆంధ్రరాష్ట్రం ఏర్పడినాక తర్వాత మెట్టు విశాలాంధ్ర మే. దానికి రాజధాని హైదరాబాదే. భాషారాష్ట్ర నిర్మాణం జరగవలసిందే."

శ్రీ అచ్యుతరెడ్డి, శంకరావు లెక్కికార్ ఎమ్. పి. గార్లు తీర్మానంలో ఇంకా స్పష్టత లేదన్నారు. తర్వాత హైద్రాబాద్ డిప్యూటీ మేయరు శ్రీ మహమ్మదాలీఖాన్ ఇలా అన్నారు :

"ఎవరు మాట్లాడినోట, ఆఖరులో వ్యవహారాలు నిర్వహిస్తే పరిపాలన సుకరం అవుతుంది. అందుకే అసఫ్‌జాహీ నవాబులు రాష్ట్రాన్ని తెలంగాణా, మరాఠ్వాడా, కర్నాటకాలని విభజించారు. తీర్మానంలో విశాలాంధ్రకు హైద్రాబాద్ రాజధానిగా వుండాలని స్పష్టపరచి వుంటే బాగుండేది."

శ్రీ మల్లప్ప కల్లూరు ఎమ్.ఎల్.ఏ. వెంటనే రాష్ట్రపునర్వ్యవస్థ జరిగితీరాలన్నారు.

స్వార్థపరత్వం కారణం

సాంఘిక సేవామంత్రి శ్రీ శంకరదేవ్ భాషారాష్ట్ర వాంఛకు 'స్వార్థపరత్వం తప్ప వేరుకారణం లేదన్నారు. పకళ్ళతాకా భాషారాష్ట్ర నిర్మాణం కోరరాదన్నారు.

భాషారాష్ట్ర నిర్మాణం జరిగితే అల్ప సంఖ్యాకుల మాటేమిటని శ్రీ రాహుల్ భాయ్ లాలీ కపాడియా భయం వెల్లడించారు.

విద్యాశాఖామంత్రి శ్రీ దేవిసింగ్ చౌహాన్ తీర్మానాన్ని బలపరచారు. విశాలాంధ్ర రాజధానిగా హైద్రాబాద్‌ను పేర్కొనక్కరలేదనీ, అది ఒక ప్రాంతీయులకుండ పక్షపాతాన్ని చూపినట్లవుతుందనీ అన్నారు. నాలుగు మూడేళ్ళలో ఎన్నికలు రాబోతున్నాయనీ వాని నెదుర్కొనడానికి సిద్ధంగా వుండాలనీ చెప్పారు.

సికంద్రాబాద్ డిప్యూటీ మేయరు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం మాట్లాడుతూ ఇల్లా అన్నారు :

"హైద్రాబాద్ మంత్రులు కొందరు బళ్ళారిచాలా కాను మైసూర్‌లో చేర్చమని తింగులు పంపారు. అందుకే హైద్రాబాద్ విషయం తీర్మానంలో స్పష్టంచేయాలంటున్నాం. దాపరికం లేకుండా ఈ విషయంలో దారి స్పష్టపరచాలి. హైద్రాబాద్‌లోసుప్రీంకోర్టు పెట్టాలని కొందరంటున్నారు. దాన్ని ఆంధ్రులంతా గాని, హైద్రాబాద్‌ను ఆంధ్ర రాజధానిగా ప్రకటించాలి.

శ్రీ మానిక్‌చంద్ పహాడే ఎమ్. ఎల్. ఏ. మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణం దేశైక్యత దృష్టిలో వుండాలని చేశారు సలహా ఇస్తూ శ్రీ వి. వి. రాజు భాషాప్రాతిపదికపై భాషా రాష్ట్రాలనిర్మాణం జరిగితే దేశంలో ప్రజాతంత్ర ప్రభుత్వాలు సంక్షోభకరంగా పనిచేయగలవన్నారు.

"భాషారాష్ట్రవిభజన అంతర్యుద్ధాన్ని ప్రజ్వలింపచేస్తుందనేది పట్టి చూపటం. హైద్రాబాద్‌ను ఇప్పుడున్న రూపంలోనే వుంచడం గతకాలపు బాధలను కలకవేస్తూ, హిందూ-ముస్లిం విభేదాలను సదేవంగా వుంచుతుంది. భాషారాష్ట్ర నిర్మాణంవలన పరిపాలనలో అసౌకర్యాలు తొలగుతాయంటూ ఇల్లా చెప్పారు.

"విశాలాంధ్రకు రాజధాని హైద్రాబాద్. స్వార్థపరులు మాత్రమే దానిని వ్యతిరేకిస్తారు."

జూన్ 1 కమ్యూనిస్టుపార్టీ రైతు-పాలేళ్ల సామరస్యం

బసవపున్నయ్య

అరికాపుల, జూన్ 3

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా పాలేళ్ళు, వ్యవసాయ కూలీలు పాలేళ్ళ కనీస కోర్కెలను తెలియజేస్తూ గ్రామములో విరివిగా ప్రచారం సాగించారు. జూన్ 1 న పాలేళ్ళందరు పనులు మాని సమావేశమై పాలేళ్ళికు కమతం కడుపు జూన్ 1 నుండి ప్రారంభమై వచ్చే సంవత్సరం జూన్ 1 తో అంతం కావాలనీ, సంవత్సరంలో 15 దినాలు సెలవులు వుండాలనీ, ప్రస్తుతపు జీతంలోపు 1 బస్తా ధాన్యం గానీ స్థానే వెంకాలనీ కోరుతూ ఆ నిర్ణయాలను రైతులకు తెలియజేశారు. పాలేళ్ళుకూచించిన ఈ కనీస కోర్కెలను రైతులు చర్చించి అంగీకరించి నిన్నను పాలేళ్ళను పనులలోకి పిలిచారు. దానితో అధికమాసం క్షేమకూడా పరిష్కారమైంది. రైతు - పాలేళ్ళ యీసామరస్యంపట్ల పొరుగు గ్రామాలవారు హర్షం వెలిబుచ్చుతున్నారు. (వి. వి.)

శాసనసభ్యులు స్వేచ్ఛగా ఓటుచేయాలి

గుంటూరు బహిరంగసభలో హెచ్చరిక

గుంటూరు, జూన్ 4

ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా నిర్ణయాలు చేసే కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీల బూటకపు క్రమశిక్షణను తోసిరాజని శాసనసభ్యులు రాజధాని విషయంలో స్వేచ్ఛగా ఓటుచేయాలి. అని హర్తాల్ అనంతరం ఇక్కడ జరిగిన పెద్దబహిరంగసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఉద్దరాజు రామం హెచ్చరించారు.

సభకు విద్యార్థినాయకుడు శ్రీఎస్. ఆర్. దాసరి అధ్యక్షత వహించారు. పలువురు ప్రసంగించిన అనంతరం రాజధాని విజయవాడ గుంటూరుమధ్య స్థాపించాలని కోరుతూ తీర్మానించారు. తీర్మానం టెలిగ్రామ్‌ద్వారా శ్రీ నడింపల్లి నరసింహారావుగారికి పంపారు.

ఆంధ్రరాష్ట్ర ఆర్థికసంఘ కార్యదర్శి ప్రకటన

ఆంధ్రరాష్ట్ర ఆర్థికసంఘం కార్యదర్శి శ్రీ ఆలూరి నారాయణరావుగారు ఒక ప్రకటనలో ఇలా అన్నారు.

"ఆంధ్ర శాసన సభ్యులు తమ పదవుల పంపకానికి, ఇతర స్వార్థాలకు స్వస్తిచెప్పి సర్వజనాంగీకారమైన కేంద్రస్థలం గుంటూరు - విజయవాడలమధ్య రాజధానిని నిర్ణయించి విశాలాంధ్ర నిర్మాణానికి కృషిచేసి ప్రజామన్ననలను పొందగలరని ఆశిస్తున్నాను."

మరి కొందరి ప్రకటనలు

రాజధానిగా విజయవాడను సమర్థిస్తూ ఈ క్రింద పేర్కొన్న వ్యక్తులు వేర్వేరుగా ప్రకటనలు చేశారు

శ్రీ యస్. రామకృష్ణారావు, మందరపు కాసులు, యస్. వెంకట్రామయ్య, పచ్చల పాపయ్య (విజయవాడ), మాదేటి హనుమంతరావు, ఎ. పుల్లయ్య, గీ మ వరం తాలూకా రాయలం పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు, గోవాడ నిరీక్షణరావు, బందరు మునిసిపల్ కౌన్సిలరుగార్లు.

కర్నూలు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మిన్నుముడుతున్న ప్రజాందోళన

ఆంధ్రదేశమంతటనుండి టెలిగ్రాములు, నిరసన తీర్మానాలు, హర్తాళులు

విజయవాడ, జూన్ 5

కర్నూలు రాజధానిగా ప్రతిపాదించిన కాంగ్రెసు ప్రజాసోషలిస్టు పార్టీలవైఖరిని నిరసిస్తూ, ఆంధ్రదేశమంతటా ఆందోళన సాగుతున్నది.

రాజధానిగా కర్నూలు నిర్ణయాన్ని నిరసిస్తూ, విజయవాడ ప్రతిపాదనను బలపరచాలని ఆంధ్ర శాసన సభ్యులను కోరుతూ ఈ క్రింద పేర్కొన్న సంఘాలు అత్యావసర సమావేశాలలో తీర్మానించాయి :

అనంతపురం జిల్లా మేడాపురం పంచాయితీబోర్డు; గుడివాడ (కృష్ణా) వాణిజ్యకుండలి; నూజివీడు తాలూకా మహిళాసంఘం; ఏలూరు తాలూకా కూరగాయల వర్తకుల సంఘం, ఏలూరు తాలూకా రామారావుగూడెం అగ్రహారం యువజనసంఘం, అల్లూరి సీతారామరాజనగర్ (విజయవాడ సిటీ) యువజనసంఘం, రాజమండ్రి బట్టల వర్కర్సు, బండ్ల సంఘం, ఇన్తడి వర్కర్సు కమిటీలు, కుకుపల్లి యువజన సమితి; నిరాలపట్టణ కల్వరల్ సమితి.

ప్రజాసోషలిస్టుల రాజీనామా

రాజధాని నిర్ణయంపై నాయకుల చర్యకు నిరసనగా

కర్నూలు రాజధానిగా నిర్ణయిస్తూ తమ పార్టీ నాయకులు అవలంబించిన ఖరీదైన నిరసనగా ఈక్రింద పేర్కొన్న ప్రజాసోషలిస్టులు అడ్‌హాక్ కమిటీ సభ్యత్వాలకు రాజీనామాలిచ్చారు

తూర్పు గోదావరిజిల్లా సభ్యుడు శ్రీ పాయపూడి రామమోహనరావు; గుంటూరుజిల్లా తెనాలి తాలూకా సభ్యుడు శ్రీ మల్లాది వెంకటేశ్వరరావుగార్లు.

కాంగ్రెసు సభ్యుని రాజీనామా

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. నాగేశ్వరరావుగారు కూడ ఈసందర్భంలో తమ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

శ్రీ యస్. రామకృష్ణారావు, మందరపు కాసులు, యస్. వెంకట్రామయ్య, పచ్చల పాపయ్య (విజయవాడ), మాదేటి హనుమంతరావు, ఎ. పుల్లయ్య, గీ మ వరం తాలూకా రాయలం పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు, గోవాడ నిరీక్షణరావు, బందరు మునిసిపల్ కౌన్సిలరుగార్లు.

ఏలూరులో హర్తాల్

ఏలూరు, జూన్ 5

కర్నూలుపట్టణం రాజధానీ నగరంగా ఏర్పాటు చేయాలనే ధోరణిని నిరసిస్తూ నిన్న ఏలూరు పట్టణంలో హర్తాల్ జరిపారు.

నిన్న సాయంకాలం బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. మాజీజిల్లా బోర్డు అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, ఆగు శ్రీ కంభంపాటి కన్నయ్యగారు అధ్యక్షత వహించారు.

కర్నూలును రాజధానిగా చేయాలనే కాంగ్రెసు-లోక్-ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుల ధోరణిని ఖండిస్తూ శ్రీ రాజభూషణరావు, శ్రీ సర్వేశ్వర్రావు గార్లు సభలో ఉపన్యసించారు.

విజయవాడనే రాజధానిగా నిర్ణయించాలని కోరుతూ వివిధ సంఘాల తరఫున టెలిగ్రాం పంపారు.

చేబ్రోలులో

తెనాలి తాలూకా చేబ్రోలులో యీరోజు కర్నూలురాజధాని సూచనకు నిరసనగా పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన జయప్రదంగా హర్తాలు జరిగింది. కాఫీ హోటల్సు, కూల్‌డ్రింకు షాపులతో సహా, వ్యాపారాలన్నీ బందయ్యాయి. ఈసంగతి టి. ప్రకాశంగారికీ, శ్రీ నాగిరెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ ఆలపాటి వంకట్రామయ్యగారలకు టెలిగ్రామ్‌లద్వారా తెలియజేయబడింది. సాయంత్రం ఊరేగింపు, బహిరంగసభ ఏర్పాటుచేయబడ్డాయి.

తెనాలిలో

తెనాలిలో 4 వ తేదీన పూర్తి హర్తాల్ జరిగింది. పాపులు ఫ్యాక్టరీలు అన్ని మూసివేయబడ్డాయి. స్థానికి కిరాణా మర్చంట్స్, కమీషన్ మర్చంట్సు సంఘాలవారు, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ తప్పా శ్రీరాములు, కొల్లిపర వెంకట నారాయణరావుగార్లు యింకా ఇతర ప్రజాసంస్థలు, వ్యక్తులు, కర్నూలును ప్రతిఘటిస్తూ విజయవాడనే రాజధానిగా నిర్ణయించాలని కోరుతూ ప్రకాశంగారికి, తెనాలి శాసన సభ్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారికి టెలిగ్రాములు పంపారు. సాయంత్రం రణరంగ చౌకులో 6 వేలమంది ప్రజలతో జరిగిన బహిరంగసభకు శ్రీ నందిపాటి వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ కొల్లా విశ్వనాథం, కొడాలి దామోదరయ్య, రావి చిన అమ్మయ్య, గుమ్మడి కుటుంబరావుగారలు ఉపన్యసించారు. కర్నూలు నూతనకు నిరసన తెలుపుతూ విజయవాడ రాజధానిగా నిర్ణయించాలనిశాసన సభ్యులను కోరుతూ, ఓటింగు సమయంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ వెంకట్రామయ్యగారు ఇదే వైఖరిని తీసుకోవాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

కడపజిల్లా ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు మన్న సోమవారం నాడు సమావేశమై, ఆంధ్ర రాజధాని విజయవాడలోను, హైకోర్టు అనంతపురంలోను స్థాపించాలని శాసన సభ్యులను కోరుతూ తీర్మానించారు. సమావేశానికి వైస్ చైర్మన్ శ్రీ సంగిశెట్టి గారు అధ్యక్షత వహించారు.

రాజమండ్రిలో 2 వేల మంది ఊరేగింపు

కర్నూలు రాజధాని ప్రతిపాదనకు వ్యతిరేకంగా 31 వ తేదీన రాత్రి 2 వేల మంది కార్మికులు రాజమండ్రి పురవీధులలో ప్రోమ్మండ్ మైదానానికి ఊరేగింపు జరిపారు. విజయవాడ రాజధాని కావాలి జాతి విద్రోహులను దూరం చేయండి! అనే నినాదాలు మార్మోగాయి.

అంతకు ముందు శ్రద్ధానంద మైదానంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరగబోయే బహిరంగసభకు శ్రీ డి. అప్పల స్వామిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ ఏలూరు సూర్యారావు, పడాల రామారావు గార్లు మాట్లాడారు. విజయవాడ రాజధానిగా చేయాలని ఏకగ్రీవంగా ఆమోదించబడింది. బంట్లు, జట్లు, అల్యామినియం, ఇత్తడి, ప్రెస్ కార్మికుల సంఘాలు, వీరేశలింగం ఆర్ట్స్ యేతర్ వారు కర్నూలు ప్రతిపాదనను నిరసిస్తూ విజయవాడ రాజధాని కావాలని ప్రకాశం, నాగిరెడ్డి గార్లకు టెలిగ్రాములు పంపారు.

బందరులో

బందరులో హర్తాల్ జరిగిన అనంతరం శ్రీ ఎమ్. శ్రీహరిరావు అధ్యక్షతను జరిగిన పెద్ద బహిరంగసభలో శ్రీ మురాల లక్ష్మీపతిరావు, సుబ్బారావుగార్లు మాట్లాడారు. బందరుప్రజలు కర్నూలు రాజధానిని వ్యతిరేకించుతున్నారని, విజయవాడనే రాజధానిగా కోరుకున్నారని తీర్మానించబడింది.

వివిధ ప్రజా సంస్థలవారు ఇదేవిధముగా కోరుతూ టెలిగ్రాములు పంపించారు.

టెలిగ్రాముల వర్షం

ఈక్రింది హోటల్లనుండి ఆంధ్రశాసన సభలో ఆయా రాజకీయ పార్టీలనాయకులకు టెలిగ్రాములు పంపారు.

పశ్చిమగోదావరిజిల్లా ఆనపర్తిలో జూన్ 3 వ తేదీన సుమారు వేయిమందితో శ్రీ డి. రాధాకృష్ణారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ పడాల రామారావుగారు రాజధాని నిర్ణయసమస్యపై ఉపన్యసించారు పిమ్మట విజయవాడ ప్రతిపాదనను బలపరుస్తూ ఒక తీర్మానం ప్రవేశపెట్టబడి ఏకగ్రీవంగా ఆమోదించబడింది. తీర్మానపాఠం శ్రీ ప్రకాశం, నాగిరెడ్డి గార్లకు టెలిగ్రాం ఇచ్చారు.

ఆనపర్తి పంచాయితీబోర్డు, వి. యల్. టి. డి. వర్కర్సుయూనియన్ వారుకూడ టెలిగ్రాములు పంపారు.

సత్తెనపల్లినుండి

1. డాక్టరు సీతారామశాస్త్రి (పం॥బోర్డు మెంబరు), 2. ఖాసిం (పం॥ మెంబరు), 3. నవీన నాట్యమండలి, 4. ప్రగతి నాట్యమండలి, 5. డాక్టరు జి. సుబ్బయ్యగారు, 6. దాగ్గల వెంకటేశ్వరరావు, (జిల్లా కాంగ్రెసు మెంబరు). 7. శ్రీ భృగుబండ సుబ్బారావుగార్లు.

8 పోలుకూరు పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ పుకుంబాక వెంకటపతి; (9) రెంటపాళ్ళ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ మక్కపాటి రామకోటయ్య, (10) గుళిపాళ్ళ ప్రెసిడెంటు శ్రీ బండారుపల్లి తిరుపతయ్య; (11) కోనూరు ప్రెసిడెంటు శ్రీ అనుముల రామిరెడ్డి, (12) ఇనుకుపాలెం ప్రెసిడెంటు బొప్పన వెంకయ్య (13) ఓర్వకల్లు గ్రామ మనసులు చామర్తి భద్రయ్య, (14) అచ్చంపేట మోటారు వర్కర్సు యూనియన్, (15) తాయంకబల సంఘం; (16) తాలూకా చేనేత సంఘం.

బాపట్లనుండి

బాపట్ల తాలూకాలోని ఈ క్రింది గ్రామాల పంచాయితీ బోర్డు ప్రెసిడెంటులు విజయవాడ రాజధానిగా కోరుతూ కర్నూలును వ్యతిరేకిస్తూ టెలిగ్రాంలు పంపారు.

పిట్టలవానిపాలెం, కంకటపాలెం, అమ్ములపాలెం, పాలపర్రు, కొత్త నేనివారి పాలెం. (వి. వి.)

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా ఎనుగండ్ల గ్రామప్రజలు, నందిగామ తాలూకా కమ్యూనిస్టు పార్టీ, కార్మికులు, మహిళా, యువజన, విద్యార్థి సంఘాలు, కవుతరం సహకార పరపతి సంఘం, కవుతరం పంచాయితీబోర్డు అధ్యక్షులు, డాక్టరు జి. సూర్యనారాయణరావు (విజయవాడ)

పండిత నిల్లూరు (ప. గో.) ప్రజలు, గూడూరు (నెల్లూరు) మైకా వర్కర్సు యూనియన్.

విజయవాడ తాలూకా రైతుసంఘం తాలూకా కమ్యూనిస్టుకమిటీల తరఫున శ్రీ ప్రకాశం, నాగిరెడ్డి, నాగిరెడ్డి గార్లకు టెలిగ్రాము లిచ్చినట్లు తెలిసింది. విజయవాడలో ఆంధ్ర రాజధానిగా నిర్ణయించాలని అందులో కోరారు. తిప్పివ్యతిరేకులకు భవిష్యత్తు అనేది వుండబోదని కూడ హెచ్చరించారు.

ప్రజాసోషలిస్టుల ప్రతికూల్యం

(సొంత విలేకరి నుండి)

మనుషుల మధ్యలోవున్న విజయవాడలో రాజధాని అంగీకరించడానికి అభ్యంతరం లేమిటి?

మేము అంటకట్టలయితే కమ్యూనిస్టుల మీద ఎక్కువ నిర్బంధం అయుల పడుస్తాం, అని తిమ్మిరెడ్డిగారు రంటున్నారు. 41 మంది ప్రతినిధులను శాసనసభకు ఎన్నుకున్న ప్రజలను అణచడం సాధ్యపడదని చెపుతున్నా

కమ్యూనిస్టుల నణచడానికే డబ్బు ఎక్కువ ఖర్చుపెడితే ప్రాజెక్టులకుడబ్బు ఎక్కడమిగులుతుంది? అదిపద్ధతి కాదు. విజయవాడనే రాజధానిగా అంగీకరించాలని కోరుతున్నా."

బొజ్జా అప్పలస్వామిగారు (పెద్దాపురం - అమలాపురం) ఇలా మాట్లాడారు

"నెహ్రూ ప్రభుత్వం వాంచూను పంపి మనలోమనకు తగాదాలుపెట్టింది. నెహ్రూ ప్రభుత్వం ఎందుకు మద్రాసును తాత్కాలిక రాజధానిగా ఒప్పుకోలేదు? ఇప్పుడు రాయలసీమవారు దత్తపుత్రులు. వారిని దత్తత చేసుకొనేటప్పుడు ఒక పత్రం ఇవ్వాలి. నేను ఆంధ్రుణ్ణి. నేను ఏపార్టీవాడిని కాదు. మద్రాసులో రాజధాని ఉంచకపోతే విశాఖలో పెట్టమని వాంచూను చెప్పాం. నెహ్రూగారు మాత్రం భారత యూనియన్ని లేవదీశారు. లిమ్మా రెడ్డిగారు ఒక ఆవుతో పోల్చారు. నాగిరెడ్డిగారు సక్రమంగానే చెప్పారు. దత్తపుత్రులకు కొంత హామీ యివ్వవలసి వుంది. నిజంగా తాత్కాలికంగానే రాజధానిని నిర్ణయించితే కర్నూలు పెట్టుకోవచ్చు.

ప్రకాశంగారు ముఖ్యమంత్రి పదవికోసం ఆశపడి కర్నూలును చెప్పారని ప్రజలు అనుకుంటున్నారు. ఈవిషయంలో ప్రకాశం, విశ్వనాథంగార్లు తప్పులేదు. దీనికి రాయలసీమవారి మంకుపట్టుమాత్రమే కారణం.

మనకు కావలసింది పరిపాలనా సౌలభ్యం. సుబ్బరాయుడుగారు విశాఖపట్నమైనా ఓటుచేస్తాముగాని విజయవాడకు చేయనుఅని చెప్పారు. ఇది మంచిదిగాదు. సబబుకాదు.

ప్రకాశం గాని, కాంగ్రెసు గాని నిజంగా గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తే కమ్యూనిజమంటే భయమవసరం లేదు. మీరు తప్పుపనులు చేస్తే కమ్యూనిస్టుపార్టీ బలపడక ఏమి అవుతుంది? రహస్య ఓటింగు ఎందుకు? లక్ష ప్రజల ప్రతినిధులు మీరు ఎందుకు భయపడాలి? మీకు ధైర్యం లేదా? రాయలసీమవారు పట్టుబడితే వారికి రాజధానిని యివ్వండి. వారు అంగీకరించితే సర్కారులో పెట్టండి. నెహ్రూ అరవవారి చేతులలో కీలుబొమ్మ అయిపోయాడు. వాంచూ రిపోర్టు వాచి నెహ్రూగారు విశాఖను ఎందుకు నిర్ణయించలేదు?"

అంతట సభ రేపు ఉదయం 9 గంటలకు వాయిదా పడింది. నేను 7 గంటలవరకు సమావేశం జరిగింది.

విజయవాడ చైర్మన్ నిరసన

విజయవాడ, జూన్ 5

పట్టణ ప్రజాసంఘం పేరుతో నిన్న సాయంత్రం 7 గంటలకు స్థానిక అన్నాక్షి పార్కులో సభ జరిగింది. కొంతమంది సోషలిస్టుయువకులు సభా ప్రారంభంలోను, తరువాతను కొంత గొడవ ప్రారంభించారు. కొంత సేపటికి నిలభా సద్దుమణిగింది.

సభలో ప్రసంగించుతూ డాక్టర్ ఎలపర్తిరావుగారు, యిలా అన్నారు

"నా అభిప్రాయంలో కె. వి. వి. రిపోర్టుశ్రీ బాగ్ చెడబడుటకు-యీ రెండూ ఆంధ్రదేశానికి రాబోయే తరువులాంటివి. ఏమైనా సరే మనకు మద్రాసు రాకుండా పోయిందో ఆనాటినుండి ఆంధ్రదేశానికి కేంద్రమైన విజయవాడలోనే మన రాజధాని వుండాలని నాఆభిప్రాయం. కర్నూలు రాజధానిగా నిర్ణయించాలనేవాళ్ళ నిని ప్రకాశంగారివద్దకు పరుగిడి అడిగితే, వెక్కిరాతా దృష్టితో అంగీకరించా నన్నారు. ఈ నిర్ణయం మనకు హానికరమని మేము చెప్పాం. కాని ఆయన నిశ్చయాన్ని మార్చుకోనన్నారు. విశ్వనాథంగారిని అడిగితే ఆయన వెంటనే సమాధానం చెప్పలేకపోయారు.

"ఈ వ్యవహారంలోచూస్తే సంవత్సరాలు ప్రజాస్వామ్య వ్యతిరేకమైన కర్నూలు ప్రతిపాదన బాధ్యతను ప్రకాశంగారికి అంటగట్టనని బోధపడుతుంది. నిప్పులో నున్న డిపళ్ళలను కోతిచేత తీయించినట్లుంది యీ వ్యవహారం.

ప్రగోళంపై ప్రజల ఆగ్రహం

పత్తిపాడు, జూన్ 3

[illegible] పత్తిపాడు [illegible] ప్రకాశం [illegible] గారి [illegible] అయారు [illegible] పై 'పదనీకాంక్ష' అనే మాటలు వ్రాసి ఊరేగించి నడివీధిలో దహన సంస్కారం చేశారు. విజయవాడలోనే [illegible] కావాలని కోరారు.

విజయవాడలో రాజధాని ఉద్యమం

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభలు

విజయవాడ, జూన్ 6

రాజధాని నిర్ణయానికి మద్రాసులో ఆంధ్రశాసనసభ్యుల సమావేశం ప్రారంభమైనరోజునుండి యిచ్చట కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ప్రతిరోజూ బహిరంగసభలు జరుగుతున్నాయి.

గత నాల్గు రోజులుగా జరిగిన సభలలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, టి. వెంకటేశ్వరరావు గారలు కర్నూలు ప్రతిపాదన వెనుకనున్న కుట్రను బహిర్గతం చేశారు.

నిన్న కొత్తపేట నేరుగోపాల స్వామి చౌకులో శ్రీ కె. ఎస్. ఆర్. ఆంజనేయులుగారి అధ్యక్షతను జరిగిన సభలో తెలంగాణా కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి, యస్. రామనాథంగారలు ఉపన్యసించారు. కర్నూలు ప్రతిపాదన ఆంధ్ర జాతి మొత్తానికే హానికరమనీ, విజయవాడలోనే రాజధాని నెలకొల్పుటకు ఆంధ్ర శాసనసభ్యులు నిర్ణయించాలనీ కోరుతూ సభలో తీర్మానించారు.

రేడియో

జూన్ : 7 ఆదివారం

విజయవాడ (857.1 మీటర్లలో)
ఉదయము : 7-0 (తె. వా); 7-15 మద్రాసు వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 మద్రాసు వలె; 1-30 మద్రాసు వలె; 1-40 (హిం. వా.); 1-50 (తె. వా); 4-0 బొమ్మరిల్లు; సాయంత్రం : 5-30 భాగవతుల కనకమ్మగారి వీణ; 5-50 హేమాద్రి వెంకటేశ్వరశాస్త్రి, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-15 గీతావళి : యడవల్లి నాగేశ్వరరావు; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 వినోద కార్యక్రమము; 8-0 హేమాద్రి వెంకటేశ్వ

అమెరికా కొత్తసూచనకు కామన్వెల్తు ఆమోదం

(౧౦)

కొరియావిషయమై కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం

లండన్, జూన్ 4

కొరియా యుద్ధఖైదీల విషయమై అమెరికా వారు చేసిన కొత్త ప్రతిపాదనను, కామన్వెల్తు ప్రధానుల సమావేశం ఈవేళ ఏకగ్రీవంగా బలపరిచినట్లు సూచిగా తెలుస్తూంది.

నేటి సమావేశంలో కొరియా సమస్యను గురించి భారతప్రధాని నెహ్రూ 45 నిమిషాలసేపు ముఖ్యమైన ప్రసంగం చేశాడు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం ముందు అంతర్జాతీయ పరిస్థితులపై నిన్న ప్రారంభమైన చర్చ నేడుకొనసాగింది. దూరప్రాచ్య, ఆగ్నేయ ఆసియా సమస్యలపై నేడు ప్రత్యేక ప్రాధాన్యత వహించాయి.

ఈచర్చల అనంతరమే, అమెరికా వారి కొత్తప్రతిపాదనను ఏకగ్రీవంగా బలపరుస్తూ నిర్ణయం జరిగింది. ఈ నిర్ణయం ఫలితంగా, ప్రస్తుత కొరియా సంప్రదింపుల సందర్భంలో బ్రిటన్, ఇండియా, పాకిస్తాను మొదలైన తొమ్మిది కామన్వెల్తు దేశాలూ, అమెరికాతో ఏకీభావం కలిగి వర్తిస్తాయనేది రూఢి అయిందని రాజకీయవర్గాలు భావిస్తున్నారు.

కొరియా సమస్యతోపాటు, ఫార్మోజా విషయమూ, వి. రా. సమితిలో చైనా ప్రాతినిధ్యంగురించికూడా చర్చించారట. బెర్లిన్‌లో చాంగ్-కై-షేక్ సేనలుండడంపట్లా కామన్వెల్తు ప్రధానులు కొందరు ఆందోళన వెలిబుచ్చారు.

సమావేశానికి ముందు చర్చిల్‌తో రష్యా రాయబారి సంభాషణ

బ్రిటిషు రాణి పట్టాభిషేకం పూర్తి కాగానే, నిన్న బ్రిటిషు ప్రధాని చర్చిల్ అధ్యక్షతను తొమ్మిది మంది కామన్వెల్తు ప్రధాన మంత్రులు సమావేశమయారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం ప్రారంభమవడానికి కొద్దిగంటలముందు లండనులోని బ్రిటిషు రాయబారి జాకబ్ మాలిక్ చర్చిల్‌ను కలుసుకుని సంభాషించాడు. ఆ తరువాత చర్చిల్, నెహ్రూ ప్రధానికి అల్పాహార విందు జరిపాడు.

అంతర్జాతీయ పరిస్థితుల సింహావలోకనంతో చర్చిల్ సమావేశాన్ని ప్రారంభించాడు. సోవియట్ విధానంపట్లా తన అభిప్రాయాలను వివరించాడు. స్వతంత్రదేశాలు తమ సైనిక సన్నాహాలను సడలించవాదన్నాడు.

తదనంతరం నెమ్మడా సమావేశం జరపాలన్న నిర్ణయాన్ని, ఆ సమావేశంలో సోవియట్‌తో సంప్రతింపుల విషయమై చర్చిలో ఆవలంబించ దలచిన వైఖరిని సమావేశం ఆమోదించింది.

ఖాన్ సోదరుల విడుదలకై ఆందోళన

ఉర్దూపత్రికల విజ్ఞప్తి

లాహోర్, జూన్ 4

"ఖాన్ సోదరులను విడుదల చేయాలి" అంటూ లాహోర్‌లోని ప్రముఖ ఉర్దూ పత్రికలు "నవాయే వఖత్", "ఆసార్" సంపాదకీయాలు వ్రాశాయి. అబ్దుల్ గఫార్ ఖాన్‌ను, సరిహద్దురాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఖాన్ సాహెబ్‌ను విడుదల చేయాలనే ఉద్యమంలో ఈ పత్రికలు కూడా చేరాయి.

"నవాయే వఖత్" ఇలా వ్రాసింది. "సరిహద్దు నాయకులను విడుదల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం నూతన దృక్పథంతో ధైర్యంగా ప్రవర్తించాలి. ఇంతవరకు ముఖ్యమంత్రి ఖాన్ అబ్దుల్ ఖయూంఖాన్ అవలంబించిన పద్ధతికంటె భిన్నంగా ప్రవర్తించాలి. ఆశిక విషయాలలో ధైర్యంగా ముందడుగు వేస్తున్న మహమ్మదాలీ ప్రభుత్వం, ఖాన్ సోదరుల విషయంలో విఫలం కాదని ఆశించుతున్నాం."

"ఆసార్"లో సుప్రసిద్ధ ఉర్దూ నిలేఖరి మహమ్మద్ షఫీ ఇలా వ్రాశాడు.

"ఖాన్ అబ్దుల్ గఫార్ఖాన్ ఇప్పటికి 6569 రోజులు, జైలు చీకటి కొట్లలో గడిపాడు. ఇప్పటికీ ఆయనకు విముక్తి కన్పించడంలేదు. గఫార్ఖాన్ ఈ శతాబ్దంలో బ్రిటిషు సామ్రాజ్యవాద శత్రువులలో అగ్రగణ్యుడు. అతని డిమాండ్లు బ్రిటిషు పోలీసు శాఖ తయారు చేసిన భోగట్టాపై ఆధారపడింది. వారిని వెంటనే విడుదలచేసి వారిలో విశ్వాసం ఉంచాలి."

ఆంధ్రా యూనివర్శిటీ

వాల్తేరు, జూన్ 3

1953 మార్చి ఏప్రిల్ నెలలో జరిగిన డిగ్రీ పరీక్షలలో ఉత్తీర్ణులయిన వారి ప్రొవిజనల్ పట్టికను ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

B. Sc (Hons) Degree Examination
Part II
Chemistry (Main)

1 వ శ్రేణి: 363 367 368 369.
2 వ శ్రేణి: 366 370 371 372 375 376.
3 వ శ్రేణి: 373 374.

ఈ డిగ్రీ పరీక్షల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.
362 364 365.

M. Sc Degree Examination in Chemistry (By Research)
First year
619 మాత్రం.

M. Sc Degree Examination in Chemistry (including Microscopy) of Foods, Drugs and Water as Special Subject
First year
620 621 622 623 625 626.

ఈ పరీక్షల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.
624.

6—6—53

శ్రీ మారుతి సినిమా
షంషీర్ (హిందీ)
భానుమతి, అశోక్‌కుమార్
మూడు ఆటలు

శ్రీ సరస్వతి
ఇన్‌స్పెక్టర్ (తెలుగు)
అంజలీదేవి, బాలచందర్, మన్మథం.
మూడు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
స్వర్గసీమ
భానుమతి, నాగయ్య
రెండు ఆటలు

శ్రీ వీలామహల్
THE JUNGLE
జంగిల్
మూడు ఆటలు

శేష్ మహల్
ఆకాష్ (హిందీ)
బలరాజ్‌సాహ్నీ, న్యూ, ఆగా
మూడు ఆటలు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ:— స్వతంత్ర కన్‌సర్న్సు లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: బకింగ్‌హాం పేట, విజయవాడ
సంపాదకవర్గం:— మద్దుపూరి చంద్రశేఖరరావు [అధ్యక్షుడు]
కంతంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు

(1 వ పేజీ తరువాయి)

వెళతాను త్వరగా హైదరాబాదు ఇప్పించమని కోరుకోవడం ప్రాధేయపడ్డాము అని సెలవు సమర్పిస్తున్నాము. (సంతకం)

కర్నూలు అయితే హైదరాబాద్ వస్తుందన్నారు. నెహ్రూ హైదరాబాద్ ఇస్తానన్నారా? పరిష్కారం విచారణ సంఘంవారు ఆర్థిక విషయాలను పరిశీలిస్తారని, అంతే అన్నారు. హైదరాబాద్ రాజధానిని కిస్సింగ్ సంగ పడుతుంది.

విశ్వనాథంగారు విశాఖలో బంగళాలు వున్నాయి కాబట్టి అక్కడ రాజధాని అన్నారు. తర్వాత కర్నూలు అన్నారు. కోటిరెడ్డిగారు ముందట మదనపల్లె అని తర్వాత కర్నూలు అన్నారు. జాలికొలిపే విధంగా ఆయన నిష్క్రమణ చేశారు.

కర్నూలులో నారికురుపులు

శంకరరెడ్డిగారు రెబలవాడలో వున్నం ఎక్కువన్నారు. ప్రతి ఆంధ్రునిలో 124 డిగ్రీల ఉష్ణం వుంది. కర్నూలులో నారికురుపులగోరం వుందని శంకరరెడ్డిగారు చెప్పలేదు.

శంకరరెడ్డి: పల్లెటూళ్ళలోనే నారికురుపులు వుంటాయి. కర్నూలులో తుంగభద్ర వున్నంతవరకు నారికురుపులు రావు.

నరసింహారావు: తుంగభద్రలో మునగమంటున్నారు మంత్రిగారు కర్నూలులో భవనాలు లేకుంటే డేరాలు వేసుకోవచ్చు నన్నారు. శంకరరెడ్డి ఆశ్రమం, సంజీవయ్య ఆశ్రమం - ఇలా స్థాపించవచ్చు. (నవ్వు)

మద్రాసులో రాజగోపాలాచారి తాకిడివుంటే కర్నూలులో బిర్లా తాకిడి వుంది. కర్నూలునుండి హైదరాబాదుకు చాలపట్లు వెళ్ళిరావచ్చు. హైదరాబాద్ చూచామని సంతృప్తిపడి తిరిగి రావచ్చు అంతే. తీరా హైదరాబాద్ వచ్చినా శ్రీబాగ్ వుందికదా కర్నూలులోనే వుంటామంటారేమో! పట్టాభిగారు పద్మవ్యూహం ప్రవేశించగలరు, బయటికి రానూ గలరు.

శ్రీబాగ్ ఒడంబడిక మార్చుకోడానికి వీలుందని ఆయన చెప్పారు. కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక విషయంలో శ్రీబాగ్ ఒడంబడికను మీరు ఎందుకు అమలు పరచరు? అసలు కర్నూలు చారిత్రిక దృష్ట్యా రాయలసీమలో భాగమే కాదు.

పొట్టి శ్రీరాములుగారి మరణానంతరం ఆంధ్రదేశంలో జ్వాల పుట్టింది. నర్సారావుపేట వద్దనుంచి అనకాపల్లి వరకు రైళ్ళు ఆపివేశారు. ప్రభుత్వాన్ని స్థంభింప చేసి రాష్ట్రం సాధించుకున్నారు. అంతేగాని కిల్లర్ల ఏర్పాటు ఏర్పాటుచేయలేదు. (హర్షధ్వనులు) హైదరాబాద్ సాధనకు కర్నూలు అవసరంలేదు. విజయవాడనుండే సాధించగలం. విజయవాడలో పనిచేస్తున్నవారూ గ్లాసులఇంజనీర్లు ఎక్కి గ్లాసు ఆపాయి. త్యాగం చేయగలవారే ఏదైనా సాధించగలరు.

రాజాజీ కోరిక

కర్నూలులో రాజధాని వుంటే ఆంధ్ర వ్యాపారం మద్రాసుతోపాటే సాగుతుంది. రాజాజీ కోరిక నెరవేరుతుంది. అందుచేత తిరిగి సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకుందాం. పంతులుగారుకూడా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ఓటు చేయవచ్చునన్నారు.

ప్రకాశం: నేను అనలేదు.

నరసింహారావు: ఇప్పుడు వాదనలు చేయను. కాగితంమీద అన్ని విషయాలూవున్నవి. పత్రికలలో కాంగ్రెసు ప్రజాసోషలిస్టు నాయకులు కలిశారనివుంది. ప్రజలు యదార్థాన్ని గ్రహిస్తారు.

ప్రకాశం: పత్రికలలో అనేకం వస్తాయి. ఇక్కడ చెప్పవద్దు.

నరసింహారావు: ఒక వ్యక్తి అభిప్రాయం కాని, పార్టీ అభిప్రాయం కాని, ప్రజాభిప్రాయం కాదేమో. గుర్రాలలో పంతులుగారు సభ పెట్టి కాంగ్రెస్‌తో కలవబడ్డారు.

ప్రకాశం: సంభాషణలలో చెప్పిన దానిని ఇక్కడ చెప్పవద్దు.

నరసింహారావు: ప్రజలనుంచి వచ్చిన తాళీపులను గూర్చి ఏమి చెబుతారు? ప్రజాసామాన్యం గుంటూరు బెజవాడలనే కోరుతున్నారు. అదే సరియైన నిర్ణయం."

చల్లా సుబ్బారాయుడు

చల్లా సుబ్బారాయుడు (ప్రజా) ఇలా చెప్పారు:

"రాజధాని నిర్ణయాన్ని ఆంధ్ర శాసనసభ్యులకు వదలడంలో నెహ్రూ ఉద్దేశ్యమేమి? రాయలసీమలో శ్రీబాగ్ ఒడంబడికకు పవిత్రత ఆపాదిస్తున్నారని, అందుచేత ఈ నిర్ణయాన్ని వారికే వదలడం మంచిదని నెహ్రూ అనుకున్నారు. రాయలసీమవారు రాష్ట్రాన్ని వ్యతిరేకించగలరని అంటున్నారు. మద్రాసులో కలిసి వుంటేనే అభివృద్ధి కలగగలదని అప్పుడు కొందరనుకున్నారు. రాష్ట్రం వస్తే అభివృద్ధి అవుతుందని మరికొందరు అభిప్రాయపడ్డారు. రాయలసీమ వారు ప్రత్యేక జాతి అని నేనన్నట్లు యం. వెంకటసుబ్బారెడ్డి గారన్నారు. అది పూర్తిగా అబద్ధం.

సుబ్బారెడ్డి: ఆరోజున రాయలసీమ ప్రతినిధుల సభలో మీరున్నారు. అంతేగాక, సర్కారువారు శ్రీబాగ్ ఒడంబడికను మీరు ఎందుకు అమలు పరచరు? అసలు కర్నూలు చారిత్రిక దృష్ట్యా రాయలసీమలో భాగమే కాదు.

మోటూరి హనుమంతరావు

జిల్లా సుబ్బారాయుడు: వెనుకబడిన ప్రాంతాలవారికి తాము తక్కువ అనే అభిప్రాయం-వుంటుందేమో, అనుమానాలు వుంటాయని అన్నానుగాని, అలా అనలేదు. విజయవాడలో రాజధాని, అనంతపురంలో హైకోర్టు అని కమ్యూనిస్టులన్నారు. విజయవాడ కేంద్ర స్థానమని అంగీకరిస్తాను. అనంతపురంలో హైకోర్టువల్ల ఆర్థిక ప్రయోజనం ఏమిటి? కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యగారు ఇదివరలో మాట్లాడుతూ రాయలసీమలో రాజధానిపెడితే అభ్యంతరం లేదన్నారు. రాజధాని ఎక్కడవుంటే అక్కడ ప్రత్యేకత వుంటుంది. రాజధానికి వెళ్ళేటప్పుడు సర్కారువారు మాఆచారాలను, అలవాట్లను తెలుసుకుంటానికి అవకాశముంటుంది. భేదాభిప్రాయాలు సమసిపోతాయి.

మీకు రాజధాని కావాలా? అభివృద్ధి కావాలా? అని అడుగుతున్నారు. రాజధానినిస్తే ఇక అభివృద్ధి కావాలని మమ్మల్ని అడుగుతారనే బెంగలేదా? మాగి భిన్నమైనవి అనేదలగా వుంది. హైకోర్టు రాయలసీమ ప్రజలకు అవసరంలేదు. రాజధాని తీసుకుంటాం అభివృద్ధికి పోరాడుతాం. సాధిస్తాం.

నాగిరెడ్డి: మీరు వద్దన్నా అభివృద్ధి సాధించి పెడతాం.

సుబ్బారాయుడు: కమ్యూనిస్టుల ప్రజాభీకలను జాగ్రత్తగా పరిశీలించాలి. తుంగభద్ర, సిద్దేశ్వరం, గండికోట ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళిక మొదటి దశలో చేర్చాలన్నారా? లేక నందికొండ చేర్చాలన్నారా? మధ్యవర్తిత్వం అవుతుందని గ్యారంటీ ఇస్తారా? రాయలసీమవారు తుంగభద్ర ఎగువ కాలువ మెకంటి ప్రణాళిక ప్రకారం నిర్మించాలని, సిద్దేశ్వరం, గండికోట కట్టాలని కె. సి. కాలువ వెడల్పు చేయాలని కోరుతున్నారు.

కర్నూలులో విజయవాడలాగా సౌకర్యాలు లేకపోయినా, అన్నివిధాలైన లోపాలున్నా, ఆ లోపాలు సరిదిద్దటానికి ప్రయత్నిస్తాం.

హనుమంతరావు

సందా నారాయణప్ప (కాంగ్రెస్) కర్నూలును బలపరుస్తూ మాట్లాడిన తర్వాత మోటూరి హనుమంతరావు గారు (కమ్యూనిస్టు) ఇలా ఉపన్యసించారు:

"ఆంధ్ర శాసనసభ కాంగ్రెస్ శాసనసభగా లాగాలేదు. అభిప్రాయ భేదాలు తీవ్రంగా వున్నాయి. మన ప్రతిష్ఠ సరియైన నిర్ణయాలకు రావటంలోనే వుంది.

నాగిరెడ్డి; మీరు వద్దన్నా అభివృద్ధి సాధించి పెడతాం.

సుబ్బారాయుడు: కమ్యూనిస్టులు ప్రజాభీకలను జాగ్రత్తగా పరిశీలించాలి. తుంగభద్ర, సిద్దేశ్వరం, గండికోట ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళిక మొదటి దశలో చేర్చాలన్నారా? లేక నందికొండ చేర్చాలన్నారా? మధ్యవర్తిత్వం అవుతుందని గ్యారంటీ ఇస్తారా? రాయలసీమవారు తుంగభద్ర ఎగువ కాలువ మెకంటి ప్రణాళిక ప్రకారం నిర్మించాలని, సిద్దేశ్వరం, గండికోట కట్టాలని కె. సి. కాలువ వెడల్పు చేయాలని కోరుతున్నారు.

కర్నూలులో విజయవాడలాగా సౌకర్యాలు లేకపోయినా, అన్నివిధాలైన లోపాలున్నా, ఆ లోపాలు సరిదిద్దటానికి ప్రయత్నిస్తాం.

హనుమంతరావు

సందా నారాయణప్ప (కాంగ్రెస్) కర్నూలును బలపరుస్తూ మాట్లాడిన తర్వాత మోటూరి హనుమంతరావు గారు (కమ్యూనిస్టు) ఇలా ఉపన్యసించారు:

"ఆంధ్ర శాసనసభ కాంగ్రెస్ శాసనసభగా లాగాలేదు. అభిప్రాయ భేదాలు తీవ్రంగా వున్నాయి. మన ప్రతిష్ఠ సరియైన నిర్ణయాలకు రావటంలోనే వుంది.

కమ్యూనిస్టుపార్టీ రాయలసీమకు సర్కారులకు పోటీ పెడుతున్నదని, నాగిరెడ్డి అమ్ముడుపోయాడని, ప్రజాభిప్రాయాన్ని గమనించడంలేదని అంటున్నారు. రాయలసీమ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేవారు నాగిరెడ్డి, పుల్లారెడ్డిగార్లు. ఊరవకొండలో సభ పెట్టి, విజయవాడలో రాజధాని కావాలని మాట్లాడాను. 2 వేలు ప్రజలు వచ్చారు.

సందా నారాయణప్ప: 2 వేలా? ఇరవైరెండా?

నాగిరెడ్డి: సంజీవయ్యగారి సభ కంటే ఎక్కువే వచ్చారు.

హనుమంతరావు; ఊరవకొండ, కళ్యాణదుర్గం, పంచాయితీ బోర్డులు, విజయవాడలో రాజధాని కావాలని తీర్మానించాయి. కడపలో సభ పెట్టి అలాగే తీర్మానించేయించారు. రాయలసీమప్రజాభిప్రాయం తెల్సుకోవాలంటే మీరు రాయలసీమ ప్రతినిధుల సభ మద్రాసులో ఎందుకు పెట్టారు? శ్రీబాగ్ ఒడంబడికలో పాల్గొనేటప్పుడు రాయలసీమ ప్రజలు గౌరవించాలని వుంది. అనంతపురంలో హైకోర్టు విజయవాడలో రాజధాని అన్నాము.

నెహ్రూను రాష్ట్రం వద్దని విజ్ఞాపనలు పంపి మద్రాసులో కలిసి వుండమన్నవారు ఆంధ్రరాష్ట్ర సాధనకు ఏమి చేయాలని సూచించారు? రాయలసీమ ప్రతినిధులు నాగిరెడ్డి, పుల్లారెడ్డి గారలే కానీమీరు కాదు.

తక్కువఖర్చుతో రాజధాని

మద్రాసు లేకపోయినా రాష్ట్రం వస్తే, కరువు పరిష్కరించకుండా అంటే మద్రాస్ కావాలన్నారు. శైశవదశలోవున్న ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక పోషణం తక్కువ. తక్కువ ఖర్చుతో రాజధాని పెట్టుకోవాలి. హైదరాబాదు కర్నూలు దగ్గర అంటున్నారు. విజయవాడకూడా దాదాపు దగ్గరే. కర్నూలులో భవనాలు వున్నవని సంజీవరెడ్డిగారనడం సాహసం. నూజివీడులో, చుట్టుపట్ల కావలసినన్ని భవనాలున్నవి.

అనంతపురంలో హైకోర్టు కావాలని కోరినది మేమేగాము. శ్రీబాగ్ ఒడంబడికమీద సంతకంచేసిన పల్లూరి రామాచారి వగైరా కూడా అలాగే అన్నారు. విశాఖపట్నంలో రాజధానిని అంగీకరించ మంటున్నారు. మేముఒప్పుకోము. ఈమూల రాజధాని ఆ మూల హైకోర్టువుంటే ప్రజలుబాధపడతారు. ప్రతిష్ఠకోసం ప్రాకులాడి అపసవ్యనిర్ణయాలు చేసేవారు తమ గోతులు తామే త్రవ్వుకుంటారు.

కర్నూలులో భవనాలకు ఎక్కువ ఖర్చవుతుంది. పంచవర్ష ప్రణాళికలో తుంగభద్ర ఎగువ కాల్వ, గండికోట వగైరా చేర్పించుకునేందుకు ఆందోళన చేద్దాం. నందికొండ లేక సిద్దేశ్వరమా అంటున్నారు. తెలంగాణా వారు కూడ వెనుకబడినవారే. సిద్దేశ్వరం వారికి యెక్కువ ఉపయోగపడదు. కనుక నందికొండ కూడా తీసుకోవాలి. కేంద్రం యీ రెండింటినీ తీసుకునేట్టు ఆందోళన చేయాలి. అలాగే కృష్ణా, గోదావరులలో కూడా అత్యవసరమైన విషయాలను - ఉదాహరణకు, కృష్ణ ఆనకట్ట - తీసుకోవాలి. అందుకు ఒక దానితో మరొకదానిని పోటీ పెట్టరాదు. ఈ విషయాలన్నిటినీ ఆలోచించి విజయవాడలో రాజధాని కావాలని నేను ఓటు చేయాలనుకున్నాను."

కావలెను

అనుభవము కల వెయింటర్లు వెంటనే కావలెను. జీతము రు. 60 నుండి 80 వరకు. పబ్లిసిటీ ఆర్ట్సు, పోస్టుబాక్సు నెం. 10, విజయవాడ-2

తాడేపల్లిగూడెంలో హర్తాలు

తాడేపల్లిగూడెం, జూన్ 5

కర్నూలు ప్రతిపాదనపట్ల నిరసన సూచకంగా తాడేపల్లిగూడెంలో నేడు పూర్తి హర్తాలు జరిగింది. విజయవాడను రాజధానిగా చేయాలని కోరుతూ వివిధ పార్టీల నాయకులకు (మద్రాసు) టెలిగ్రాములు పంపబడినవి.

విసుర్రొండలో

కర్నూలు రాజధానికి వ్యతిరేకించుటకూ, విసుర్రొండలో (గుంటూరు జిల్లా)లో హర్తాల్ జరిపారు. విజయవాడలో రాజధానిని స్థాపించాలని కోరారు.

మార్క్సిస్టు శక్తుల సమైక్యత

అవసరమని ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుని ఉద్బోధ

దూమ్రాన్ (బీహార్), జూన్ 4

కాంగ్రెసును అధికారాన్నుండి బయటకు నెట్టేందుకు దేశంలో నిజ మార్క్సిస్టు శక్తులు వెంటనే సమైక్యం కావాలని అఖిల భారత ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుడు జనరల్ మోహన్ సింగ్ ఇక్కడ మాట్లాడుతూ ఉద్బోధించారు.

బీహార్ రాష్ట్ర ఫార్వర్డ్‌బ్లాక్ తొమ్మిదవ వార్షికసమావేశాన్ని ప్రారంభిస్తూ జనరల్ మోహన్ సింగ్ యింకా యిలా అన్నారు:

సిద్ధాంత విభేదాలతో మనలో మనం తగువులాడుకుంటూ కూర్చుంటే పనికిమాలిన కాంగ్రెసు పాలనక్రింద ప్రజల యక్షయాతనలు యిలాగే కొనసాగే ప్రమాదం ఉంది.

సభకు అధ్యక్షత వహించిన మక్కత భవపూరి కాంగ్రెసు ప్రజలకు గత ఆరేండ్ల కాలంలో చేసిన ద్రోహాన్ని బయలు చేశారు.

వాడకే ఓటు చేయాలనుకున్నాను."